Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో **శతభిషా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు**

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:41 Issue No.41 | బుధవారం Wednesday | జూన్ 18, 2025 18 June 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# సర్క్యులర్ ఎకానమీపై త్వరలో నూతన పాలసీ

**ఏడాదిలోగా రాష్ట్రంలో 3 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'**

**అక్టోబర్ 2 నుంచి 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం**

**87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు**

**వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు'**

**సర్క్యులర్ ఎకానమీ'పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా... రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మొదటగా రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని, అలాగే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. మంగళవారం సచివాలయంలో సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై 'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్కు'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని చెప్పారు. 11 రంగాలు, 3 శాఖలపై ప్రధానంగా దృష్టిసర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

మిగతా 2లో

## అప్పు చెల్లించలేదని చెట్టుకు కట్టేసి మహిళపై దాడి .. సీఎం చంద్రబాబు ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

చిత్తూరు జిల్లాలోని కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం నియోజకవర్గం నారాయణపురంలో ఓ మహిళపై దాడి చేశారు. మహిళను చెట్టుకు కట్టేసి మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు అమానుషంగా వ్యవహరించారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు జిల్లా ఎస్పీతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.నిందితులను అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని స్పష్టంగా ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సీఎం చెప్పారు.

మిగతా 2లో

## దుర్గమ్మ భక్తులకు అదనపు సౌకర్యాలు




ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి:

శ్రీ కనకదుర్గమ్మ వారి ఆర్జిత సేవల బుకింగ్, విరాళాలు చెల్లింపులు, ఇతర సమాచారం పొందుకోవడానికి విజయవాడ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, తారాపేట మాడపాటి గెస్ట్ హౌస్, వన్ టౌన్ జమ్మి దొడ్డిలో ఉన్న దేవస్థానం కౌంటర్ లో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్ ప్రకటించారు. భక్తుల విజ్ఞప్తి మేరకు ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు, అన్ని రకాల సేవలు, సమాచారం ఈ కౌంటర్ల లో భక్తులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఎక్కడ దేవస్థానం ఆఫీస్ లు, కౌంటర్లు ఉంటే అక్కడ అన్ని సేవా బుకింగ్, విరాళాల స్వీకరణ ఏర్పాటు చేస్తున్నామని, దుర్గమ్మ సేవలు అందరికి అందుబాటులోకి తేవడమే ప్రధానంగా పనిచేస్తున్నామన్నారు. కంప్యూటర్ ఆపరేట్ చేయగలిగే సామర్థ్యం ఉన్న దేవస్థాన సిబ్బందికే ఈ కౌంటర్ లో విధులు కేటాయిస్తామని ఈవో వివరించారు.మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ 1 వ నెంబర్ ప్లాట్ ఫారం సమీపంలో ఉన్న దేవస్థానం కౌంటర్ ఈవో పరిశీలించారు. భక్తుల నిమిత్తం అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా ఆదేశించారు.

## యోగా దినోత్సవ కార్యక్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రజలందరూ మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను విడుదల చేసి ఈ సంవత్సరం జూన్ 21న మనం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు.గత దశాబ్ద కాలంగా దేశ ప్రజలు ఈ గొప్ప కార్యక్రమానికి అందిస్తున్న ఆదరణ ఒక ప్రత్యేకమన్నారు.గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఎడాది జూన్ 21న విశాఖపట్నం కేంద్రంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని " యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం" (Yoga for One Earth, One Health) అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నామన్నారు.యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం,పర్యావరణ పరిరక్షణ,మరియు ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుందన్నారు. యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని, ఇది శరీరం మరియు మనస్సు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయ పడుతుందన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన,ప్రశాంతమైన మరి యు సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. శారీరకంగా మరియు మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన,ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారన్నారు.

ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనమన్నారు.యోగా ద్వారా మనం స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారత దేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా, వేగం గా సాధించ గలుగుతామన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి పంచా యతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలైనంత ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలని కోరారు.ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా,బహిరంగ ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ముఖ్యంగా పంచాయితీ భవన్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో నిర్వహించాలని సూచిం చారు. దీనివల్ల పిల్లలు,యువత, మహిళలు మరియు పెద్దలు సహా అన్ని వర్గాల ప్రజలు యోగా వల్ల ప్రయోజనాలు పొంది,ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచు కోగలరన్నారు.అందరం కలిసి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంతో ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవడానికి గొప్ప ప్రేరణనిస్తుందని ప్రధాని గట్టిగా విశ్వసిస్తున్నానన్నారు.యోగా ద్వారా వారు మరింత ఆరోగ్యకరమైన,ప్రశాంతమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆశిస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

## ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం, పనితీరు పర్యవేక్షణ ప్రవేశపెట్టాం

**పనితీరు ఆధారంగా పోస్టింగులు, బదిలీలు**

**అక్రమాలకు, రాజకీయ జోక్యానికి అడ్డుకట్ట వేశాం**

**వారసత్వంగా వచ్చిన సమస్యల్ని అధిగమిస్తున్నాం**

**కూటమి ప్రభుత్వ మొదటి ఏడాదిలో ప్రభుత్వ వైద్య రంగంలో మార్పునకు శ్రీకారం**

**ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని అందించే దిశగా సానుకూల వాతావరణాన్ని కల్పించి మంచి ఫలితాల్ని సాధించే దిశగా మొదటి అడుగు వేశామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ వైద్య రంగంలో భాగస్వాములైన అందరూ జవాబుదారీతనం మరియు క్రమశిక్షణలతో వ్యవహరించడం అన్ని స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది పనితీరును పర్యవ క్షిస్తూ ఫలితాల్ని మదింపు చేయడం, బాగా పనిచేసిన వారిని ప్రోత్సహించడం మరియు అక్రమాలు, రాజకీయ జోక్యాన్ని అడ్డుకోవడం వంటి అంశాల ఆధారంగా

మిగతా 2లో

## సభ్యసమాజం సిగ్గుపడేలా కుప్పంలో మహిళపై దాష్టీకం

**రాష్ట్రంలో మహిళలకు కనీస రక్షణ లేదు**

**మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన టీడీపీ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలి**

**అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసి హింసిస్తారా?**

**కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటనపై చంద్రబాబు వివరణ ఇవ్వాలి**

**బాధిత మహిళలను పరామర్శించే తీరిక ప్రభుత్వానికి లేదు**

**ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం**



ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసించడం సభ్య సమాజం సిగ్గుపడే ఘటన అని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. విశాఖపట్నం నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు కనీస రక్షణ కూడా లేదనేందుకు ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. ఈ సంఘటనలో బాధితురాలిని పరామర్శించే తీరిక కూడా ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

ప్రజాభూమి

## బనకచర్లతో వారికి నష్టం లేదు : మంత్రి నిమ్మల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలంగాణలో అంతర్గత రాజకీయ పోరు కోసమే పోలవరం-బనకచర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. నికర జలాల్ని ఈ ప్రాజెక్టు కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వాడట్లేదనే విషయాన్ని ఎగువ రాష్ట్రాలు గ్రహించాలని కోరారు. తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకోవాలనే దురుద్దేశాలు చంద్రబాబుకు, ఏపీ ప్రభుత్వానికి ఎప్పుడూ లేవని తేల్చిచెప్పారు. దిగువ పరివాహక ప్రాంతానికి నదీ జలాల చట్టంలోనే ప్రత్యేక హక్కులున్నా తమ సీఎం చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేననే భావనతో వ్యవహరించారని గుర్తుచేశారు.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాల పేరిట జలవనరుల శాఖ మంత్రి మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతి సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాయలసీమ దాహార్తి తీర్చి ఆ ప్రాంత కరవు నివారణ కోసం సముద్రంలో కలిసే 200 టీఎంసీల వృథా నీటిని ఈ ప్రాజెక్టు కోసం వాడుకుంటున్నామని వివరించారు. దీనికి అభ్యంతరాలు పెడుతున్న వారికి తెలంగాణలో అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులకు నిబంధనలు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## నెతన్యాహును చూసి మోడీ నేర్చుకోవాల్సిందెంతో?



శత్రువును దెబ్బ తీయాలంటే ఎలా? తాము చేసే పనికి ప్రపంచం ఏమనుకున్నా.. ప్రపంచానికి పెద్దన్న మద్దతు ఎలా సొంతం చేసుకోవాలి? కారణం ఏమైనా యుద్ధానికి కాలు దువ్వినప్పటికి నోరు తెరిచి ఎవరూ మాట్లాడలేని పరిస్థితిని ఎలా క్రియేట్ చేయాలి? తమకు శత్రువైనా ఒక దేశాధ్యక్షుడ్ని చంపేస్తేనే పరిస్థితి చక్కబడుతుందన్న సంచలన.. షాకింగ్ వ్యాఖ్యలు చేయగలిగిన సత్తా ఎవరికి ఉంది? లాంటి ప్రశ్నలకు వచ్చే ఏకైక సమాధానం ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు.ఇరాన్ పై నిప్పుల వర్షం లాంటి ఆయుధాలతో దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తాజాగా జరుగుతున్న యుద్ధం రెండు దేశాలకే పరిమితం కాకుండా.. ప్రపంచాన్ని ప్రభావితం చేసేదే అయినప్పటికి.. నోరు తెరిచి మాట్లాడలేని పరిస్థితి. అయితే.. ఇజ్రాయెల్ కు అనుకూలంగా వ్యాఖ్యలు చేయటం లేదంటే నోరు విప్పి మాట్లాడేందుకు సుతారం ఇష్టపడని పరిస్థితి ఆసక్తికరంగా చెప్పక తప్పదు. కారణం.. ఇజ్రాయెల్ శక్తి సామర్థ్యాలు.. సాంకే తికత.. అన్నింటికి మించి అగ్రరాజ్యం అమెరికా నుంచి సంపూర్ణ సహకారంతో పాటు.. నీ వెంట మేం ఉన్నాం. మీరేం చేసినా మేం చూసుకుంటామన్న ధీమానే వీటికి కారణం. తాజాగా మాట్లాడిన ఇజ్రాయెల్ ప్రధాని.. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని హతమారిస్తేనే యుద్ధం ముగుస్తుందన్నారు. టెహ్రాన్ పై టెల్ అవీవ్ చేస్తున్న దాడుల్ని సమర్థించిన ఆయన.. ఇరు దేశాల మధ్య సంఘర్షణను పెంచే కన్నా యుద్ధాన్ని త్వరగా ముగించటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఇరాన్ పై తమ దాడుల్ని సమర్థించుకుంటూ మాట్లాడిన నెతన్యాహు.. తాను మాట్లాడే ప్రతి మాటలోనూ అమెరికా ప్రయోజనాల కోసం తాము యుద్ధం చేస్తున్నామని.. అమెరికా తరఫున తాము పోరాడుతున్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉండటం గమనార్హం. అందుకు ఆయన చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. ఆయనేమన్నారన్నది ఆయన మాటల్లోనే చదివితే శత్రు దేశాన్ని మరే దేశమైనా టార్గెట్ చేస్తే.. అగ్రరాజ్యం అండ ఎలా రావాలన్న దానికి నెతన్యాహు ఒక పెద్ద ఉదాహరణగా చెప్పొచ్చు. ఆపరేషన్ సింధూర్ వేళ పాక్ ను ఒంటరి చేసేందుకు మరింత వ్యూహాత్మకంగా ఎలా వ్యవహరించాలన్న విషయాన్ని ప్రధాని మోడీ ఇజ్రాయెల్ ప్రధాని నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు<.ఇంతకూ ఇరాన్ మీద తాము చేసిన దాడుల్ని సమర్థించుకుంటే.. ఇదంతా చేసింది అమెరికా కోసం కూడా అన్న భావన కలిగేలా చేసిన నెతన్యాహు వ్యాఖ్యల్లోకి వెళితే.. - మేం కేవలం మా శత్రువుతో మాత్రమే యుద్ధం చేయటం లేదు. వారు ఇజ్రాయెల్ కు.. అమెరికాకు మరణం అని నినాదాలు చేస్తున్నారు. మేం సైతం వారి దారిలోనే నడుస్తున్నాం. - వారి తీరు త్వరలో అమెరికాకు చేరుతుంది. ఇరాన్ చేపట్టిన శాశ్వత యుద్ధాన్ని అడ్డుకోవటానికి ఇజ్రాయెల్ చర్యలు చేపట్టింది.- ఇరాన్ చేపట్టిన శాశ్వత యుద్ధం ప్రపంచాన్ని అణు విపత్తు వైపు నెడుతోంది. దురాక్రమణను అంతం చేయటం.. దుష్ట శక్తులకు ఎదిరించి పోరాడటం లాంటి వాటితో ఇజ్రాయెల్ దాన్ని అడ్డుకుంటోంది. - ఇరాన్ అణు కార్యక్రమం హిట్లర్ అణు టీంలాంటిది. వారితో ప్రపంచానికి పెను ముప్పు పొంచి ఉంది. - ఇరాన్ ద్రష్టిలో అమెరికానే తొలి లక్ష్యం. చాలా ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఇరాన్ అస్థిరపరిచే శక్తిగా మారింది. - అర శతాబ్దంగా ఇరాన్ పాలనతో ప్రతి ఒక్కరూ భయపడే విధంగా తయారైంది. - సౌదీలోని అరామ్ కో చమురు క్షేత్రాలపైనా దాడులు జరిగాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాప్తి.. విధ్వంసం.. వ్యవస్థలను బలహీనం చేయటం పెరిగిపోయింది. - ఇరాన్ దౌత్య చర్యలు తప్పుదారి పట్టించేవి. వారు అబద్ధాలు.. మోసంతో నకిలీ చర్చలు చేస్తున్నారు.

అమెరికాను ఇరకాటంలో పెట్టాలనుకుంటున్నారు. - ఇరాన్ పెంచుతున్న క్షిపణుల తయారీ.. అణు కార్యక్రమం కేవలం ఇజ్రాయెల్ కు మాత్రమే ముప్పు కాదు.అరబ్ దేశాలు.. యూరప్.. అమెరికాకు సైతం ముప్పే. - కొన్నిసార్లు దుష్ట శత్రువుకు వ్యతిరేకంగా పోరాడాలి. దాన్ని అమెరికా ప్రజలు సహజంగానే అర్థం చేసుకుంటారు. అమెరికా అధ్యక్షుడు సైతం దాన్ని అర్థం చేసుకున్నారు. అందుకు అండగా నిలబడ్డారు.

## సర్క్యులర్ ఎకానమీపై త్వరలో నూతన పాలసీ

మొదటిపేజీ తరువాయి

నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా 'స్వచ్ఛత' అవార్డులను వచ్చేఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలని నిర్దేశించారు. ప్లాస్టిక్ రహిత నగరాలు : ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండి... 4 నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని చెప్పారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటుజిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ - పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు-రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు-ఆక్వా-పౌల్ట్రీ ఈ మూడు రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు. రాజస్థాన్, కర్నాటక, మహారాష్ట్రలో సర్క్యులర్ ఎకానమీ కోసం అందిస్తున్న ప్రోత్సాహకాల వివరాలను అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సర్క్యులర్ ఎకానమీ ప్రయోజనాలు :రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్థంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనా. అలాగే మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చు. మరోవైపు ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. 10 వేల మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభిస్తుంది. దీంతోపాటు పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుంది. దీనికి తోడు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. కర్బన వాయువుల విడుదల తగ్గుతుంది. భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చు.

## అప్పు చెల్లించలేదని చెట్టుకు కట్టేసి మహిళపై దాడి .. సీఎం చంద్రబాబు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

చిత్తూరు జిల్లాలోని కుప్పంలో అప్పు వసూలు చేసేందుకు మహిళను చెట్టు కట్టి దాడి చేసిన అమానవీయ ఘటన చోటు చేసుకుంది. కుప్పం పురపాలిక పరిధిలోని నారాయణపురం అనే గ్రామంలో సోమవారం ఈ విషయం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు నారాయణ పురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప దగ్గర రూ.80 వేలను అప్పుగా తీసుకున్నాడు.

అప్పుల భారం భరించలేక ఊరు విడిచిపెట్టి వెళ్లిపోగా, అతని భార్య పుట్టిల్లు శాంతిపురం మండలంలో ఉండి కూలీ పనులు చేసుకుంటూ కుమారుడిని పోషిస్తున్నారు.ఈ క్రమంలో నారాయణపురం పాఠశాలలో కుమారుడి టీసీ తీసుకునేందుకు వచ్చిన ఆమెను మునికన్నప్ప, అతని భార్య మునెమ్మ, కుమారుడు రాజా, కోడలు జగదీశ్వరి పట్టుకొని భర్త తీసుకున్న డబ్బు చెల్లించాలని తీవ్రంగా వాగ్వాదానికి దిగారు. కొద్ది రోజుల్లో డబ్బులను తిరిగి చెల్లిస్తామని ఆమె చెప్పినా వారు వినిపించుకోలేదు. ఆమెను చెట్టుకు కట్టి విచక్షణారహితంగా దాడి చేయగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళను విడిపించారు.

బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి తక్షణం స్పందించిన సీఎం చంద్రబాబు జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. హోంమంత్రి అనిత బాధితురాలితో మహిళతో వీడియో కాల్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

నిందితులపై కఠిన చర్యలకు హోంమంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అప్పు తీర్చలేదని భార్యపై దాడి బాధాకరమని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శైలజ అన్నారు. బాధితురాలిని వీడియో కాల్‌లో పరామర్శించిన ఆమె ఆధునిక సమాజంలో ఇలాంటి పాశవిక ఘటనలు సిగ్గుచేటు అన్నారు. ఫోనులో జిల్లా ఎస్పీ నుంచి వివరా లు అడిగి తెలుసుకుని, బాధితులకు అండగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు.దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసినట్లు కుప్పం డీఎస్పీ పార్థసారధి తెలిపారు.

ఈ ఘటనపై మాట్లాడిన ఆయన మునెప్ప, రాజా, వెంకటమ్మ, జగదీశ్వరి అనే నలుగురు మహిళను చెట్టుకు కట్టేసి కొట్టారని ఆయన తెలిపారు. వాట్సప్‌లో ఫొటో రాగానే పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మహిళపై దాడి చేసిన నలుగురిని అరెస్ట్ చేసి అటెంప్ట్ టూ మర్డర్ కేసు నమోదు చేశామన్నారు. ఆర్థిక లావాదేవీల వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని, రాజకీయాలకు సంబంధం లేదన్నారు. కుప్పం సబ్ డివిజన్ పరిధిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత మహిళపై దాడి చేసిన నలుగురిని రిమాండ్‌కు తరలించామన్నారు.

## సభ్యసమాజం సిగ్గుపడేలా కుప్పంలో మహిళపై దాష్టీకం

మొదటిపేజీ తరువాయి

ఇటువంటి దారుణానికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆమె ఎమన్నారంటే... కుప్పం మండలం నారాయణ పురం గ్రామంలో శిరీష అనే మహిళకు జరిగిన అన్యాయం మీద వైయస్సార్సీపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తోంది. తప్పు చేసిన టీడీపీ కార్యకర్తలను తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. అప్పు తీర్చలేదనే కారణంతో మహిళను చెట్టుకు కట్టేసి కొట్టడం దారుణమైతే, సాక్షాత్తూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలో జరగడం దౌర్భాగ్యం. మహిళను అవమానించేలా ఇంత ఘోరమైన సంఘటన జరిగితే హోంమంత్రి అనిత వీడియో కాల్ లో పరామర్శించి చేతులు కడిగేసుకుంది. రాష్ట్రంలో మహిళల మీద వరుస అఘాయిత్యాలు, దాడులు జరుగుతుంటే ఈ ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చుంది. మహిళ అయ్యుండీ హోంమంత్రి కనీస బాధ్యతగా నడుచుకోవడం లేదు. మహిళను నేరుగా వెళ్లి పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని ధైర్యం చెప్పి రాకుండా వీడియో కాల్‌తో సరిపెట్టేసింది.

ఆడబిడ్డ మీద ఎవరు చేయి వేసినా అదే వారికి ఆఖరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతూనే ఉన్నారు. నేరాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం చూసీచూడనట్టు వదిలేస్తూనే ఉంది. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పంలోనే టీడీపీ కార్యకర్త సమాజం సిగ్గుపడే విధంగా ఇంత హేయంగా దాడి చేస్తే ముఖ్యమంత్రి ఏం చర్యలు తీసుకున్నట్టు? ఇకనైనా మహిళలపై నేరాలు ఆగుతాయో లేదో చెప్పాలి. మహిళల మీద చెయ్యేస్తే తాట తీస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మైకుల ముందు చెబుతారు. కానీ వరుస దాడులు జరుగుతున్నా ఆయన ఏ ఒక్కరికీ తాట తీసింది లేదు. ఈ దారుణాలను సాక్షి మీడియా బయటకు తీసుకొస్తుంటే ఓర్వలేక సాక్షి మీడియా మీద అక్రమ కేసులు పెట్టారు. టీడీపీ నాయకులతో సాక్షి కార్యాలయాల మీద దాడులు చేయించారు. ఎన్ని తప్పుడు పనులు చేసినా నిందితులు మాకేం కాదనే భరోసాతో బతుకుతున్నారు.

పొలిటికల్ గవర్నెన్స్ అమలు చేస్తానని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యల ఫలితమే మహిళల మీద జరుగుతున్న ఈ దాడులకు కారణం. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై గంటకు మూడు అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని ప్రభుత్వమే మండలిలో సమాధానం చెప్పింది. చంద్రబాబు అసమర్థ పాలనలో దుండగులు చెలరేగిపోతున్నారు.ఇప్పటికైనా మహిళల రక్షణ పై సీఎం చంద్రబాబు సమీక్షలు నిర్వహించాలి. పోలీసులను ప్రతిపక్ష నాయకుల మీద కక్షసాధింపులకు, అక్రమ అరెస్టులకు వాడుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగించాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యాచారాలు, దాడులకు గురైన మహిళల కుటుంబాలను ప్రభుత్వం తక్షణం ఆర్థికంగా ఆదుకోవాలి. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర మహిళలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.

## ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం, పనితీరు పర్యవేక్షణ ప్రవేశపెట్టాం

మొదటిపేజీ తరువాయి



వైద్య సేవల్ని మెరుగుపర్చడానికి గత ఏడాది కాలంగా కృషి చేసినట్లు మంత్రి వివరించారు. ఈ మేరకు మంత్రిగా బాధ్యతల్ని స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రిత్వ శాఖ ప్రయత్నాలు, ఫలితాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి 5 పేజీల వివరణాత్మక నివేదికను సమర్పించారు. గతేడాది జూన్ 16న పదవీ స్వీకారం చేసిన మంత్రి ఈనెల 16న ముఖ్యమంత్రికి తన నివేదికను పంపారు. క్రమశిక్షణ, జవాబుదారీతనంగత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా వైఖరితో వైద్య సిబ్బందిలో గైరు హాజరీ, జవాబుదారీతనం లేకపోవడం, వివిధ స్థాయిల్లో పనితీరు మరియు ఫలితాలపై పర్యవేక్షణ లోపించడం కారణంగా వైద్య సేవల నాణ్యత దెబ్బతిందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ వారసత్వంగా సంక్రమించిన ఈ సమస్యల్ని అధిగమించడానికి నిర్దిష్ట ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం గత ఏడాదిగా చేసిన కృషి సత్ఫలితాల్ని ఇస్తోందని మంత్రి తన నివేదికలో ముఖ్యమంత్రికి వివరించారు. వైద్య సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపీ సేవల్లో కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలో ఇతోధికంగా పెరుగుదలను సాధించామని, ఇది ప్రజారోగ్య రంగంలో వచ్చిన మార్పునకు నిదర్శనమని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. తత్ఫలితంగా ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సర్వేల్లో ప్రభుత్వ వైద్య సేవల పట్ల సానుకూలత బాగా పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశ్నించడం ద్వారా మెరుగైన పాలనా ప్రక్రియసమగ్ర సమాచారంతో విశ్లేషణాత్మక ప్రతిపాదనలతో కూడిన నిర్ణయాలు ఏ రంగంలోనైనా సత్ఫలితాల్ని సాధించడానికి ప్రధానమని మంత్రి అన్నారు. పరిపాలనా బాధ్యతల్ని పలు స్థాయిల్లో నిర్వహిస్తున్న వైద్యుల్లో పాలనా విషయాల్లో సరైన శిక్షణ, నిపుణత లోపించడంతో పాటు మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న కింది మరియు మధ్య స్థాయి అధికారుల సామర్థ్యంలో కొరత కారణంగా పలు అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించడంలో సమగ్రత లోపించడాన్ని తాము గుర్తించామని, దీన్ని అధిగమించడానికి తన ప్రయత్నం చేశానని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి వివరించారు. అట్టి లోపాలు తన దృష్టికొచ్చిన ప్రతిసారీ నిర్మొహమాటంగా తగు ప్రశ్నలు లేవనెత్తడంతో పాటు వివరణల్ని కోరడం ద్వారా దస్త్రాల్ని(ఫైళ్లు) సమర్పించే విధానంలో మార్పుల్ని తెచ్చామని ఆయన అన్నారు.

ఈ ప్రయత్నం సానుకూల ఫలితాల్ని ఇస్తోందని...యధాలాపంగా దస్త్రాల్ని పంపితే మంత్రి లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్న ఆలోచన అధికారుల్లో కలిగి వారు జాగ్రుత వహిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. అక్రమాలు, రాజకీయ జోక్యానికి అడ్డుకట్టగత ప్రభుత్వ హయాంలో ప్రజారోగ్య రంగంలో నెలకొన్న అక్రమాలు, రాజకీయ జోక్యంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాస్థాయిలో జరిగిన వైద్య సిబ్బంది నియామకాల లిస్టులు కలెక్టర్ల కార్యాలయాల్లో కాకుండా మంత్రుల ఇళ్లల్లో తయారయ్యాయని, ఆ కాలంలో నెలకొన్న అవినీతి,అక్రమాలు, రాజకీయ జోక్యానికి ఇది అద్దం పట్టిందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ వైఖరికి గతేడాదిలో అడ్డుకట్ట వేశామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 8,000 పైగా వైద్యులు, ఇతర సిబ్బంది నియామకాన్ని ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా చేపట్టామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. వివిధ నిర్మాణ పనులు, మందులు మరియు పరికరాల కొనుగోళ్లలో నియమనిబంధనల ప్రకారం టెండర్లపై నిర్ణయాల్ని తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. మెరుగైన పనితీరుకు ప్రోత్సాహంగతానికి భిన్నంగా వివిధ స్థాయిల్లో మంచి పనితీరును కనపర్చిన వారిని ప్రోత్సహించే దిశగా తాము నిర్దిష్టమైన చర్యల్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

ఈ మేరకు జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్వోలు, డిసిహెచ్‌యస్‌లతో పాటు ప్రభుత్వాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్ల పోస్టింగులు, బదిలీలు చేశామని ఆయన వివరించారు. వ్యత్యాసంఐదేళ్ల గత ప్రభుత్వ హయాంలో ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి అన్నారు. కేంద్రం నుండి కొత్త పథకాలు, నిధుల మంజూరులో ఈ విషయం స్పష్టమయ్యిందని ఆయన తెలిపారు. దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వ మొదటి ఏడాదిలోనే రూ.1,065 కోట్ల వ్యయంతో గ్రామ స్థాయిలో 3,318 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి కేంద్ర అనుమతిని పొందామని, 10 నూతన క్రిటికల్ కేర్ బ్లాకులు, 13 సమీకృత ప్రజారోగ్య ప్రయోగ శాలలు మంజూరయ్యాయని, మున్నెనడూ లేని విధంగా ఆయుష్ సేవలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.83 కోట్ల కేంద్ర నిధుల మంజూరు, ఆహార పదార్థాల నాణ్యత నిర్ధారణ నిమిత్తం ప్రయోగశాలల నిర్మాణానికి రూ.90 కోట్ల కేంద్ర నిధులు పొందగలిగామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి వివరించారు.

కృషికి గుర్తింపుక్షేత్ర స్థాయిలో ఆరోగ్య పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణ, ఫలితాల మదింపు ప్రాతిపదికన 2024-25 కాలంలో రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ అమలు తీరును కేంద్ర ప్రభుత్వం ప్రశంసిస్తూ పనితీరు ప్రోత్సాహకంగా రాష్ట్రానికి రూ.100 కోట్లు విడుదల చేసిందని, మొదటి ఏడాదిలో రాష్ట్రంలో ప్రజారోగ్య సేవల్ని మెరుగుపర్చడానికి కూటమి ప్రభుత్వం కృషికి ఇది సాక్షాత్కారమని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. మార్పు తెచ్చాం-మరింతగా కృషి చేయాలికూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో ప్రభుత్వ వైద్య రంగ పాలన మరియు ప్రజలకు మెరుగైన సేవలందించడంలో నిర్దిష్ట విధానాలతో ప్రజారోగ్య రంగంలో మార్పు తేగలిగామని...అయితే ముఖ్యమంత్రి ఆశయాల మేరకు ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా చేయాల్సింది ఇంకా ఉందని, ఆమేరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

## కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్ స్కూల్ కు ఏ విధమైన అనుమతులు లేవు

### జిల్లా ఉప విద్యాశాఖ అధికారిని- భారతి



ప్రజా భూమి, కామవరపుకోట

తడికలపూడి గ్రామంలో నీ కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్ స్కూల్ కు ఏ విధమైన పర్మిషన్ లేవని జిల్లా ఉప విద్యాశాఖ అధికారిని చెప్పారు. పాఠశాలలకు తనిఖీలలో భాగంగా కామవరపుకోట విద్యాశాఖ అధికారి, డి సుబ్బారావు, సిహెచ్ ప్రశాంత్ కుమారు పాఠశాలలు తనిఖీకి వెళ్లారు. ఇతనికీలలో భాగంగా పాఠశాలకు ఏ విధమైన గుర్తింపులు లేవని చెప్పారు. గుర్తింపు లేని పాఠశాలలకు పిల్లల్ని చేర్పించవద్దని ఆమె చెప్పేరు. గతంలో చదివిన విద్యార్థులకు టీసీలు ఇప్పించే విషయంపై చర్చించినట్లు చెప్పారు. గుర్తింపు లేని పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు చేర్పించుకుండగా, గుర్తింపు ఉన్న పాఠశాలలో చేర్పించవలసిందిగా ఆమె కోరారు.

## గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద యోగేంద్ర కార్యక్రమం



ప్రజా భూమి, కామవరపుకోట

గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద యోగేంద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సరళ కుమారి చెప్పారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సంధర్భంగా యోగాంధ్ర -2025 కార్యక్రమము అమలులో భాగంగా కామవరపుకోట మండలం గుంటుపల్లి గ్రామ పంచాయతీ నందు పర్యాటక కేంద్రం అయిన బౌద్ధ గుహల నందు ది.18.06.2025 ఉదయం 05.30 గం॥లకు జిల్లా కలెక్టర్, ఏలూరు జిల్లా, ఏలూరు వారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమము నిర్వహించబడును.కావున సదరు యోగా కార్యక్రమమునకు కామవరపుకోట మండలంలోని స్వచ్ఛంద సంస్థలు వారు యోగ పై అవగాహన కలిగిన వారు ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు కూడా కార్యక్రమమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

## రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వరి విత్తనాలు పంపిణీ



ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద పంచాయతీలోని వరి రైతులకు వరి 1064,బీపీటీ 5204,మటు 1064,మటు 1121, రకాల విత్తనాల సబ్సిడీ పై పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు పంచాయతీలోని రాచన్నగూడెం, తాటి రామన్నగూడెం, గోపాలపురం, లంకలపల్లి, జిల్లెలు గూడెం, గ్రామాలలో సుమారుగా 122 మంది రైతులకు 37 క్వింటాల విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమం రాచన్నగూడెం పంచాయితీ ప్రెసిడెంట్ సున్నం వరలక్ష్మి, ఎంపీటీసీ పుసం ఉదయ్ కుమార్, ఎన్డీఏ కూటమి నాయకుల, సచివాలయ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రాచన్నగూడెం టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పులుమోలు శివాజీ, మండల తెలుగు యువత సెక్రటరీ పేరు బోయిన దాము, బరగడ రాజు, తోట పండు,రాచన్నగూడెం పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బోడపాటి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కొప్పులు కార్తీక్, సెక్రటరీ గొడుగులు కిరణ్, వీరమల్ల శ్రీను, కుంజ రమేష్, తాటి లక్ష్మణ్, సంకురు, కారం ముత్యాలరావు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శతభిషా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, కామవరపుకోట

గుర్రాల చెరువు వద్ద ఉన్న రాహువు కేతు విగ్రహాలకు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు.మంగళవారం షష్టి శతభిషా నక్షత్రం సందర్భంగా కామవరపుకోట గ్రామంలో గుర్రాల చెరువు వద్ద దేవాలయంగా విరాజిల్లుచున్న రాహు కేతు సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి విశేషంగా అభిషేకాలు అర్చనలు జరిగినవి. కాలసర్పదోష నివారణ కొరకు అలాగే వివాహము సంతానయోగ్యత కొరకు అధిక సంఖ్యలో భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాల స్వీకరించి తరించినారు. ఈ కార్యక్రమంలో సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు. దుర్గ బాబు ఆలయ పున్న నిర్మాణ నిర్వాహకులు మరియు సుదర్శనం శ్రీనివాస్ ఆచార్యులు చక్రవర్తుల సాయిరామాచార్యులు కార్యక్రమాలు జరిపించినారు.

## ఎంపీపీ పాఠశాలను పునః ప్రారంభించిన ఐటిడిఎ పీఓ అపూర్వ భరత్

**- శిథిలావస్తలో ఉన్న పాఠశాలను బాగుచేయించాలని దృష్టికి తీసుకువెళ్ళిన గ్రామస్తులు.**
**- పీఓ చొరవతో ముందుకు వచ్చిన దాతలు.**
**- క్యూబ్ వైస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వాళ్ల సహకారంతో, సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థలతో పాఠశాలకు మోక్షం.**
**- నాడు నేడు తరహాలో దాదాపు 2లక్షలు వ్యయంతో పాఠశాల రూపు రేఖలు మార్చిన వైనం.**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూనవరం మండలం కొండాయిగూడెం గ్రామంలో ఎంపీపీ పాఠశాలను చింతూరు ఐ.టీ.డీ.ఏ. పీఓ అపూర్వ భరత్ చేతుల మీదిగా మంగళవారం పునః ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాల శిధిలవాస్తులో వుంది అనీ, వర్షం వస్తే కనీసం కింద కూర్చోడానికి వీలు లేకుండా మొత్తం వర్షం నీటితో నిండిపోతుందనీ గ్రామస్తులు పీఓని కలవడం వల్లన, ఈ విషయం లో పీఓ సానుకూలంగా స్పందించి సమరిటన్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ, అధినేత రామ్ కుమార్ క్యూబ్ వైస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ వాళ్ల సహకారంతోసమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ వాళ్లు ఈ కార్యక్రమాన్ని ఈ యొక్క ప్రాజెక్టు వ్యయం 200000.లక్షల రూపాయిలతో నాడు నేడు తరహా లో పాఠశాల రూపురేఖలు మార్చడం జరిగింది. ఈ స్కూల్ విషయం లో మా పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థ చేసిన సహాయాన్ని మా గ్రామస్తులు ఎప్పటికీ మర్చిపోమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ కరక రాజ్ కుమార్, సోడే ముత్తయ్య, సోడే రాజబాబు, సోడే కన్నారావు, మడకం శ్రీను, మడకం మల్లయ్య, కారం శ్రీను, కుంజా రాము, మడకం నాగరాజు గ్రామస్తులు పిల్లల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లా సమాచార పౌరసంబందాల శాఖాధికారిగా సిహెచ్చ్ శ్రీనివాస్

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమాచార పౌర సంబం ధాల అధికారిగా సిహెచ్చ్ శ్రీనివాస్ నియమితులయ్యారు. మంగళవారం శ్రీనివాస్ పదవి బాధ్యతలను బదిలీపై వెళ్లిన కె లక్ష్మీనారాయణ నుండి స్థానిక కలెక్టరేట్ నందు స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహు కరించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా సంబంధాల వ్యాప్తి కొరకు బహుళ మీడియా వ్యవస్థల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రచార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచారం చేస్తూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిం చడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు ప్రభుత్వ విధానాలు, ప్రణాళి కలు మరియు సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలపై అన్ని వర్గాల ప్రజలలో అవగాహన కల్పిస్తూ చిట్ట చివరి లబ్ధిదారుల వరకు సద్వినియోగం చేసుకు నేలా విస్తృత ప్రచారం గావించాలన్నారు ప్రాథ మికంగా ప్రభుత్వ విధా నాలు కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజే యడంపై ఒక వైపు ప్రచారం చేస్తూ,మరోవైపు ప్రభుత్వం తన విధానా లు మరియు కార్యక్రమాలపై ప్రజల స్పందన గురించి ప్రభుత్వానికి తెలియ జేయాల్సిన బాధ్యత సమాచార పౌర సంబంధాల శాఖ అధికా రులపై ఉందన్నారు. ఈ పదవి బాధ్యతల స్వీకర ణ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ కె లక్ష్మీ నారాయణ, డివిజనల్ పి ఆర్వోఒ వి వి రామిరెడ్డి సిబ్బంది నాగరాజు, నరసింహారావు పి విఘ్నేశ్వరి పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత సంకల్ప కార్యక్రమంలో పాల్గొనడం మనందరి భాగ్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు - వెంకటలక్ష్మి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వికాసి భారత సంకల్ప కార్యక్రమంలో మనమందరం పాల్గొనడం మనందరి భాగ్యం అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి అన్నారు.జీలుగుమిల్లి మండలం భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని జీలుగుమిల్లి మండలం దర్భగూడెం నిర్వహించారు. భారతదేశ ప్రధాని సరాసరి పదకొండు సంవత్సరాలు పరిపాలించడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలు తో లిఖించేదనిదని ఆమె అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబెట్టిన ఘనత మోడీకి దక్కుతుందని ఆమె అన్నారు. కరోనా టైంలో, పాకిస్తానికి తగిన గుణపాఠం చెప్పడంలోనూ, ప్రపంచ దేశాలలో భారత దేశ పతాకాన్ని ఎగరవేయడంలోనూ భారత ప్రధాని మోడీని మించిన వారు మరొకరు లేరని ఆమె అన్నారు. కాశ్మీర్లో జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఆపరేషన్ సింధూర్ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగించిందని ఆమె అన్నారు. శత్రు దేశాలకు వెన్నులో వణుకు పుట్టిందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారిని దర్భ గూడెం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ సభకు హాజరైన వారిని తీసుకొని వెళ్ళిపోవడం పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ గ్రామాన వికసి భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్తుంటే, జీలుగుమిల్లి మండలంలోని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చోచనీయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా నాయకులు వేమూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం గురించి అనేక విషయాలు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు కే ఎల్ ఎం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు రాలు కేతిరెడ్డి రాజకుమారి, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు అందజేత

ప్రజా భూమి, కామవరపుకోట



కుటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కామవరపుకోట మండల టిడిపి అధ్యక్షులు హరిబాబు అన్నారు. జలపవారిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలోభారత ఉపరాష్ట్రపతి, గొప్ప తాత్వికుడు, ఆదర్శ విద్యావేత్త అయినడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నూతన పుస్తకాలు, బ్యాగులువిహిత పద్ధతిలో అందజేయడం జరిగింది.ఈ పుణ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుఏలూరి హరి రామకృష్ణ విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు అందిస్తూ,వారితో ముచ్చటించి, చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకుఅవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలంటే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలకు అవసరమైన నాణ్యమైన విద్యా వనరులు అందించడమే నేటి బాధ్యతగా భావిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో అంకాలంపాడు పంచాయతీ సర్పంచ్ చొక్కా స్వర్ణ, అంకాలంపాడు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కనమతారెడ్డి నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఈ విధంగా చిన్నారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం, వారికి ప్రేరణనివ్వడం కేవలం కార్యక్రమం కాదు టీడీపీ పార్టీ చేస్తున్న సమాజ సేవకు ప్రతీక.విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పా టుగా నిలిచే ఇటువంటి సేవా కార్యక్రమాలుమరిన్ని గ్రామాలలో నిర్వహించేందుకు హరిబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

## నేడు జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామంలో యోగాంధ్ర..

**ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమం..**
**శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల జనరేషన్ వేగవంతం చేయాలి..**
**రానున్న మూడు రోజులపాటు పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు..**
**జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి..**

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట



యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జూన్ 18వ తేదీన కామవరపుకోట మండలం జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామాల వద్ద ఉదయం 6.30 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. మంగళవారం యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులతో జాయింట్ కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన గుంటుపల్లి బౌద్ధరామంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రానున్న మూడు రోజులపాటు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యోగాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. యోగాసనాలు శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్ల జనరేషన్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అదే విధంగా ఈనెల 21వతేదీ అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈనెల 21న భారీ స్థాయిలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించడానికి గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో గుర్తించిన 5,053 వేదికల్లో ఆరోజు యోగాభ్యాసన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలన్నారు. ఇందుకు పకడ్బందీగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరిని అంతర్జాతీయ యోగా దినోత్సవంలోకి యోగాసనాల కార్యక్రమంలో పాల్గొనేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వివిధ లొకేషన్స్ లో ప్రతిరోజు నిర్వహించే యోగా కార్యక్రమాల ఫొటోలు, అభ్యాసకుల హాజరు, డేటాను, అభ్యాసన కార్యక్రమం పూర్తయిన వెంటనే అప్ డేట్ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు జిల్లాలో ఇంతవరకు 8,60,072 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు.

## వ్యసాయంలో ఆధునిక పద్ధతిని పాటించాలి

### వ్యవసాయ శాఖ అధికారి ముత్యాలరావు

ప్రజా భూమి, కామవరపుకోట



వ్యవసాయంలోఆధునిక పద్ధతిని పాటిస్తూ దిగుబడి ఎక్కువగా పొందాలని వ్యవసాయ శాఖ అధికారి దారా ముత్యాలరావు ఆన్నారు. కామవరపుకోట మండలం ఆడమిల్లి మరియు అంకాలంపాడు గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విస్తరణ కార్యక్రమము అయిన పొలం పిలుస్తుంది కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైంది కాబట్టి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని మరియు నూతన సాంకేతిక పద్ధతులను వ్యవసాయంలో వినియోగించి తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ ప్రధాన పంటగా వరి పంట సాగు చేయడం జరుగుతుందని, అందుకుగాను ఎమ్ టి యు -1061, ఎం టి యు -1064, బిపిటి -5204 వంటి రకాలను రైతులు సాగు చేయాలని తెలిపారు. ప్రస్తుతం రైతులకు అన్నదాత సుఖీభవ పథకమునకు సంబంధించి ఈ కేవైసీ చేయడం జరుగుతుందని వ్యవసాయ సాగు భూమి కలిగిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించు కోవాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగు విధానంలో సలహాలు సూచనలు కొరకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయమునకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి హరి రామకృష్ణ హాజరై వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు ప్రతి రైతు కూడా వినియోగించుకొని తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వరలక్ష్మి, గంగాధర రావు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులు హాజరైనారు.

## రానున్న వరదల సమయం కల్లా నిర్వాసితుల తరలింపులు జరిగేనా?

### ముంపు గ్రామాలలో చర్చనీయాంశంగా మారిన అంశం!

ప్రజాభూమి, వేలేరుపాడు



రానున్న జులై, ఆగస్టు నెలలో సంభవించే గోదావరి వరదల నాటికి నిర్వాసితులను సురక్షిత కాలనీలకు తరలింపులు జరిగేనా? అన్న చర్చలు వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని ముంపు గ్రామాలలో చర్చనియాంశంగా మారాయి. 41 కాంటూరు పరిధిలోని గ్రామాలలోని నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ఆర్ అండ్ ఆర్, గృహ నష్ట పరిహారాలు దరిదాపు 80% అందించినప్పటికీ, మిగిలిన వారి సంగతి ఏమిటనేది అగమే గోచరంగా మారింది. ఈ విషయం పై ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గాని నోరు ఎత్తకపోవడంతో నిర్వాసితులు అయోమయానికి గురవుతున్నారు. ఇక అన్ని రకాల ప్యాకేజీలు అందుకున్న వారు, తమకు కేటాయించిన పునరావాస కాలనీలకు ఎప్పుడు తరలిస్తారు, అన్న ఎదురుచూపుల్లో ఉన్నారు. స్థానిక రెవిన్యూ అధికారులు మాత్రం, ముంపు గ్రామాలలో ఇటీవల తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహించి, వరదలకు ముందుగానే గ్రామాల వీడి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సి ఉందని ,అందుకు సంసిద్ధంగా ఉండాలని పేర్కొనడంతో, ఆయా గ్రామాల ప్రజలు తమకు కేటాయించిన గృహాలు అన్ని వసతులతో అప్పగిస్తేనే తాము కదులుతామని లేకుంటే కదిలే ప్రసక్తే లేదని మొరాయిస్తున్న సంగతి విధితమే , గతం మాదిరి తమను వరదల సమయంలో, గుట్టలపై, మెట్టలపై ఉంచితే ఉండే పరిస్థితి లేదని, ఆ సమయంలో వర్షాలు గుట్టలపై దోమలు, విషకీ టకాలు బారిన పడి, పలు రోగాల బారిన పడి ప్రాణాపాయ స్థితిని ఎదుర్కోవా ల్సిన దుస్థితిని అనుభవించామని ,ఇకపై ఆ విధంగా తమను పశువుల మాదిరి తరలించే ప్రయత్నాలు మానుకొని, పునరావాస కాలనీలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆ అధికారులకు స్పష్టం చేయటం జరిగింది. అయినప్పటికీ అధికార యంత్రాంగంలో ఆ విధమైన ఏర్పాట్లు చేస్తున్న దాఖలాలు ఏమి కనిపించట్లేదన్న ఆరోపణలు మెండుగానే ఉన్నాయి.

పాలకులు మారిన పరిస్థితులు యధాతధమే న న్నా నిట్టూర్పులు ముంపు గ్రామాల ప్రజల నుంచి మెండుగా వినిపిస్తున్నాయి.ఏదో నామమాత్రంగా ముందుగా హెచ్చరికలు చేశామని, తరువాత వరద ముంచుకొస్తుంటే వారే ఖాళీ చేసి ఏదో ఒక ప్రాంతానికి తరలిపోతారన్న నిర్లక్ష్యంలో అధికార యంత్రాంగం ఉందన్న ఆరోపణలు లేకపోలేదు. ఈ విధమైన పరిస్థితుల్లో రానున్న గోదావరి వరదలను ముంపు గ్రామాల ప్రజలు ఏ విధంగా ఎదుర్కోవాల్సి వస్తుందో అన్నది ప్రశ్నార్థకంగానే మారింది.



## రౌతులపూడి ప్రభుత్వ పాఠశాలలో తల్లికి వందనం గ్రాండ్ సక్సెస్ పై సమావేశం
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల




ప్రజాభూమి రౌతులపూడి

రౌతులపూడి ప్రభుత్వ పాఠశాలలో తల్లికి వందనం గ్రాండ్ సక్సెస్ పై సమావేశం ఏర్పాటు చేసిన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం పాల్గొన్నారు . తల్లికి వందనం లబ్ధిదారులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది అని, థాంక్యూ సీఎం సార్ అంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ మా నాయకులు లోకేష్ పై వైస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, తల్లికి వందనం గ్రాండ్ సక్సెస్ పై నియోజవర్గ ప్రజలందరి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభతో పాటు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పైడి మల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్య ప్రభ

ప్రజాభూమి రౌతులపూడి



రౌతులపూడి మండలం, మల్లంపేట గ్రామంలో జరుగుతున్న పైడిమల్లమ్మతల్లి జాతరమహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, మల్లంపేట టిడిపి నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం
### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్ గత సార్వత్రిక ఎన్నికల అనంతరం నుంచి నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాధపు వీరబాబు,కురుముల్లా నాగేశ్వరావు, బుదిరెడ్డి శ్రీనివాస్, సూరపురెడ్డి నరేష్, సత్తి సోమరాజు,మొగిలి గంగాధర్,గంధం శ్రీను,శ్రీమన్నారాయణ, డ్రిల్ మాస్టారు, ముత్యాల సుబ్బారాయుడు,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజుకు శుభాకాంక్షలు వెల్లువ
### శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గండేపల్లి మండలం మురారి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంక విల్లి రాజారావు (రాజు) కు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, మలిరెడ్డి సిరి, గోరజాల వెంకన్న దొర, గద్దె అప్పన్న, సుంకవిల్లి వీర్రాజు, జగ్గంపేట మహిళా శక్తి కమిటీ సభ్యులు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుంకవిల్లి రాజు మాట్లాడుతూ కమిటీ చైర్మన్ తో కలిసి మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల శ్రేయస్సు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రాల పెద్ద వెంకన్న దొర, ఉండవల్లి బుల్లి రాజు, అట్రూ కాశీ విశ్వనాథం, పుచ్చకాయల సత్యనారాయణ, పుచ్చకాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్ గా ఆచార్య జి. సుధాకర్ పదవీ విరమణ
### ఇన్చార్జి రిజిస్ట్రార్ గా ఆచార్య కె.వి స్వామి

ప్రజా ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సేవలందించిన ఆచార్య జి సుధాకర్ మంగళవారం పదవీ విరమణ చేశారు. యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమానికి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై ఆచార్య జి సుధాకర్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 ఆగస్టు 18వ తేదీ నుండి రిజిస్ట్రార్ గా సుధాకర్ విశేష సేవలు అందించారని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఎప్పుడు చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటారని, పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆచార్య జి సుధాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాల అభివృద్ధిలో తాను భాగస్వామ్యం అయినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన విశ్వవిద్యాలయ అధికారులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఆచార్య సుధాకర్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆచార్య సుధాకర్ తిరిగి ఆంధ్ర విశ్వవిద్యాలయ హూమన్ జెనిటిక్స్ ఆచార్యులుగా సేవలందిస్తారు.

ఇంచార్జ్ రిజిస్ట్రార్ గా ఆచార్య కె.వి. స్వామి....

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్ గా ఆచార్య కె.వి స్వామిని నియమిస్తూ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ఉత్తర్వులు జారీ చేశారు. వీసీ ప్రసన్నశ్రీ ఆచార్య కె.వి స్వామికి ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రిజిస్టర్ ఛాంబర్ లో ఆచార్య కె వి స్వామి రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించారు. విశ్వవిద్యాలయ సిబ్బంది అంతా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## రౌతులపూడి మండలంలో కలుసుత ఆహారం తిని 46 మంది రోగులకు అస్వస్థత

### రోగులను పరామర్శించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ప్రజా భూమి రౌతులపూడి




రౌతులపూడి మండలం దబ్బాక సార్లంక గ్రామాలకు చెందిన కొంతమంది కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై, రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 46 మంది రోగులను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మంగళవారం పరామర్శించారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సమీపంలో ఉన్న మోదకొండమ్మ పాదాలు వద్ద పండగ చేసుకునేందుకు కొన్ని కుటుంబాలు శనివారం రాత్రి తరలి వెళ్లారు. మీరు వెళ్లేటప్పుడు పులిహోర చేసుకుని వెళ్లి శనివారం రాత్రి ఆదివారం ఉదయం కూడా దాన్ని సేవించడంతో కొంతమందికి వాంతులు విరేచనాలు ఏర్పడ్డాయి అన్నారు. ఆ వేడుకలలో పాల్గొన్న దబ్బాది, సార్లంక గ్రామాలకు చెందిన కుటుంబాలు వాంతులు విరోచనాలతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. దీంతో వారు పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం సాయంత్రం వరకు చికిత్స పొంది సోమవారం తిరిగి ఇండ్లకు చేరుకున్న సరే తిరిగి వాంతులు విరోచనాలు అవ్వడంతో వారిని రౌతులపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనలో వంతల చెల్లాయమ్మ 63 మృతి చెందినట్లు ఆ గ్రామ వాసులు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న ఎమ్మెల్యే సత్య ప్రభ వైద్యులతో మాట్లాడి వారికి నాణ్యమైన వైద్య సేవ అందించాలని ఆదేశాలు చేశారు. అధికారులందరినీ అప్రమత్తం చేసి నిరంతరం పర్యవేక్షించారు. మంగళవారం రౌతుల పూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి వెళ్లి, వారి ఆరోగ్య స్థితిగతులను ఎమ్మెల్యే సత్య ప్రభ అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు . వైద్య సిబ్బందికి మరి ఇతర అధికారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఎమ్మెల్యే తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలుషిత ఆహారం తిన్న ప్రతి ఒక్కరు కూడా ప్రస్తుతం కోలుకుంటున్నారని అన్నారు. వంతల చెల్లాయమ్మ అనే వృద్ధురాలు మాత్రం దురదృష్టవశాత్తు మరణించింది చెప్పారు. రోగులకు మెరిగిన వైద్యము అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేసామని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి తన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మీడియా తో తెలిపారు.

## కాకినాడ జిల్లా జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా అడపా భరత్ కుమార్,

### అంగరంగ వైభవంగా పాలకవర్గం స్వీకార కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా అడపా భరత్ కుమార్, పాలకవర్గం స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయం నందు చైర్మన్ గా అడపా భరత్ కుమార్, వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ సమక్షంలో రిజిస్టర్లో సంతకాలు చేసి అక్కడ నుండి భారీ ఊరేగింపుతో జగ్గంపేట గ్రామదేవత రావులమ్మవారిని దర్శించుకుని అక్కడనుండి సోమలమ్మ అమ్మవారిని దర్శించుకుని రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ కి చేరుకున్నారు. జగ్గంపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వారందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, వరుపుల సత్య ప్రభ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు, రాష్ట్ర వ్యవసాయ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిఠాపురం జగ్గంపేట, జనసేన ఇన్చార్జిలు ఎం శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు యనమల, జ్యోతుల మాట్లాడుతూ జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీకి ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గం ఈ ప్రాంత రైతులకు అన్ని విధాల సహకరిస్తూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను మరింత బలోపేతం చేసి జగ్గంపేట మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లను గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి జగ్గంపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## మాతా, శిశు మరణాల నివారణకు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం మధ్యాహ్నం మాతృ మరణాలు, శిశు మరణాలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ మాతా, శిశు మరణాలు సంభవించడం చాలా బాధాకరం అన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యే వరకు తల్లి ఆరోగ్య పరిస్థితుల్లో తేడాలను ఎప్పటికప్పుడు గుర్తించి, తగు సూచనలు చేయడం, వైద్య పరమైన అంశాల గురించి అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. గోకవరం పీహెచ్సీ పరిధిలో జరిగిన మాతృ మరణం, వేమగిరి పీహెచ్సీ పరిధిలో ఒక రోజు వయస్సు గల చిన్నారి మృతి, మార్కొండపాడు పీ హెచ్సి పరిధిలో 39 రోజుల చిన్నారి మృతి చెందిన కేసులు విషయమై సంబంధిత పి హెచ్ సి సిబ్బంది, వైద్యుల సమక్షంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి ఎటువంటి అంశాలపై దృష్టి సారించాలో వైద్యులు తెలపాలని కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. ఘటన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా కేసు స్టడీ చెయ్యడం వలన మరణాలు నివారించే అవకాశం ఉందని చెప్పారు. వైద్యుల సూచనలకు అనుగుణంగా అందచేసిన వైద్య సేవలు, పరీక్షలు, ఆరోగ్య సంరక్షణ విషయంలో వొచ్చిన మార్పులు, ఎదుర్కొన్న ఆరోగ్య పరమైన సమస్యలకు చెందిన హెల్త్ హిస్టరీ పై సమావేశం లో సమీక్షించారు. గోకవరం పీహెచ్సీ పరిధిలో జరిగిన మాతృ మరణం పై క్షేత్ర స్థాయిలో కేసు పూర్వాపరాలతో రికన్స్ట్రక్షన్ చేయడానికి వెళదామని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, డి ఐ వో డా. పి. కోమల, గైనకాలజిస్ట్ హెడ్ డాక్టర్ అక్కా మాంబ , శిశువైద్యుడు డాక్టర్ మోహన్ చంద్ర , పాథాలజీ డాక్టర్ వెంకట్ లక్ష్మి, పిసి అండ్ పిఎన్డిటి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పిఎస్ఎల్ ప్రసన్న, డిప్యూటీ డీఏమ్ హెచ్ వో డాక్టర్ పి. సుధాకర్ బాబు, డాక్టర్ జె. సంధ్య, పి హెచ్ సి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం....

### వ్యవసాయ రంగంలో ఏం చేంజర్ గా డ్రోన్ల వాడకం ప్రారంభం.
### సాంకేతకను జోడిస్తే రైతులకు మేలు చేకూరుతుంది ..
### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తే రైతులకు మేలు చేకూరుతుందని, వ్యవసాయ రంగంలో గేమ్ చేంజర్ గా డ్రోన్ల వాడకం మారనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులైన అన్నదాతలకు పవర్ టిల్లర్లు, డ్రోన్లు ఎమ్మెల్యే అందజేశారు. మొత్తం 59 మంది లబ్ధిదారుల్లో 52 మందికి రూ. 1.16 కోట్ల (1,16,19,860 రూపాయలు) విలువైన పవర్ టిల్లర్లను అందజేశారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ. 50,47,340 కాగా మిగిలినది రైతుల భాగస్వామ్యంగా ఉన్నదని వ్యవసాయ అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఏడుగురు రైతులకు రూ. 68.60 లక్షల విలువైన డ్రోన్లను అందజేశారు. ఇందులో రూ. 54.88లక్షలు ప్రభుత్వ సబ్సిడీ కాగా,రూ. 13.72 లక్షలు రైతుల భాగస్వామ్యంగా ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంపిణీ అనంతరం శాసనసభ్యులు సత్యానందరావు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో నానాటికీ పెరుగుతున్న పెట్టుబడులను నియంత్రించి అధిక దిగుబడులను సాధించేందుకు వ్యవసాయ యాంత్రీకరణ ఎంతగానో దోహదం చేస్తోందన్నారు. సాగు విధానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని సూచించారు. అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలస్తీనాకు సంఘీభావంగా వామపక్షాలు ప్రదర్శన యుద్ధం వద్దు శాంతి ముద్దు
### వామపక్ష నేతలు తాటిపాక మధు,పవన్, చీకట్ల పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ చేపట్టిన మారణహోమాన్ని ఖండిస్తూ, వామపక్షాలు సిపిఐ సిపిఐఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు రాజమండ్రి జాంపేట ఆజాద్ చౌక్ సెంటర్ వద్ద యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతిని కాంక్షిస్తూ కార్యక్రమం చేపట్టారు. అంతక ముందు చర్చి సెంటర్, చేపల మార్కట్ మీదుగా ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, సిపిఐ (ఎం) జిల్లా నాయకులు బి పవన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు చీకట్ల వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థుల ఆశ్రయాలపై దాడి చేయడం మానవత్వానికి వ్యతిరేకం. ఇది ఒక రకంగా జాతి నిర్మూలనయే. ఇజ్రాయెల్ "ఫ్రీడమ్ ఫ్లోటిల్లా" అనే మానవతా సహాయక నౌకపై అంతర్జాతీయ జలాల్లో దాడి చేసిన ఘటనను కూడా వారు తీవ్రంగా ఖండించారు. వాలంటీర్లను వెంటనే విడుదల చేయాలని, గాజాకు సహాయం నిర్బంధం లేకుండా అందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న ప్రపంచ శాంతి కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదగా పోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి లావణ్య, సిహెచ్ సునీల్, సేపని రమణమ్మ, పి త్రిమూర్తులు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.పూర్ణిమరాజు, ఐ సుబ్రహ్మణ్యం, రాజా, ఎస్. ఎస్. మూర్తి, పడాల రామకృష్ణ, రామచంద్రరావు, రాంబాబు, సిపిఐఎంల్ రామినిడు శ్రీనివాస్ అప్పారావు రమణ గోవింద్ సీపీఐ నాయకులు టి నాగేశ్వరావు జట్ల సంఘం అధికారబడి దేముడు బాబు, వెంకట్రావు, నల్ల రామారావు రెడ్డి రమణ కొండ దుర్గమ్మ తదితరులు పాల్గున్నారు

## బ్రాహ్మణ మహా సంఘం జిల్లా అధ్యక్షులుగా కైపా ద్వారకనాథ శర్మ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ కైపా ద్వారకా నాదశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి ప్రసాదు శర్మ ఆదే శాలు అందాయి. సందర్భంగా బ్రాహ్మణ సంఘం నూతన జిల్లా అధ్యక్షులు కైపా ద్వారకానాథ్ శర్మ మాట్లాడుతూ, తనను ఏకగ్రీవం గా ఎంపిక చేయడంలో కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ,రాష్ట్ర పతినిధి అనంత కుమారి, రాష్ట్ర ఏబీవీఎం ఈ డి సెల్ స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ రానువ నరేష్ కుమార్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో బ్రాహ్మణ బలోపేతానికి కృషి చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులను అలాగే జిల్లా కమిటీని ఏర్పాటు చేశాలా కృషి చేస్తూ బ్రాహ్మణు ల ఉన్నతికి శక్తివంచన లేకుండా పని చేయడం జరుగుతుందన్నారు.

## పట్టుదలతో విద్యాభ్యాసం సాగించాలి

### -విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్నలక్ష్మిలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాండురంగనాయకులు ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పాఠశాలకు వందేళ్ళకు పైబడి చరిత్ర ఉందన్నారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు విదేశాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మంచి స్థానం పొందాలని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచేలా విద్యాభ్యాసం సాగించాలన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, నిఘంటువులు బెల్టులు తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాల పై చర్యలు తీసుకోండి

### -పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బైఠాయించి టాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, అక్రమంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం తదితర విద్యాసామాగ్రి పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయల వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే అనుమతి లేకుండా నడుపుతున్న భాష్యం విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. భాష్యం విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్ణయించిన సమయాన్ని పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సంబంధిత పాఠశాలపై చర్యలు తీసుకోని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, భరత్ మొహమ్మద్ అలీ, సుశాంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి వందనం కార్యక్రమం పై సమావేశం: ఎంపీడీవో సాయి మనోహర్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో తల్లి వందనం కార్యక్రమం పై సమావేశాన్ని ఎంపీడీవో సాయి మనోహర్,ఎంఈఓ గోపాల్ నాయక్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లివందనం అనే కార్యక్రమంలో ప్రతి లబ్ధిదారులు నష్టపోకుండా చూడాలని వారు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ తల్లి వందన కార్యక్రమం అందరికీ లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.రేషన్ కార్డు,జీఎస్టీ,టాక్స్ నాలుగు చక్రాల వంటి సమస్యలు ఉన్న యెడల సచివాలయం నందు గ్రామ కార్యదర్శి వెల్ఫేర్ సహాయకులు డిజిటల్ సహాయకులు సంప్రదించాలని తెలిపారు.అలా కాలీ ఎడల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమస్యను పరిష్కరించుకొని అవకాశం కూడా కలదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీని కలిసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు జీ.ఎం శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వికసిత భారత దేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11సంవత్సరాల కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ ఎంపీ పాక వెంకటసత్యనారాయణ హిందూపురం కు చెందిన పలువురు బిజెపి నాయకులు మంగళవారం కలిశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ ఎంపీగా సత్యసాయి జిల్లాకు మొదటిసారి విచ్చేసిన సందర్భంగా పుష్పగుచ్చం అందించి ఆహ్వానం పలికారు అనంతరం స్థానిక సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుంది

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందని ముఖ్య అతిథులు అయిన డాక్టర్ నరసింహులు, డాక్టర్ వైష్ణవి ,రోటరీ క్లబ్ నరేందర్ రెడ్డి, లాయర్ సుమలత, కౌన్సిలర్ కేత లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీవో హోం లో ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా రజని ట్రస్టు, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో కన్నా వెంకటేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో 50 మంది రక్తదానం చేయడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలను తెలుపుతూ మెడల్స్, ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. తదుపరి ముఖ్య అతిథులను ట్రస్ట్ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జయరామిరెడ్డి ,శ్రీధర్, జయప్రకాష్, ఉదయ్ కుమార్, నాగరాజు, శివకుమార్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించండి

### -సమీక్షా సమావేశంలో అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించేందుకు ఉన్నత న్యాయస్థానాల ఆదేశం మేరకు జూలై 5వ తేదీన నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ దాలతో విజయవంతం చేసేందుకు న్యాయవాదులు, పోలీసులు సహకరించాలని అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ కోరారు. మంగళవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, హిందూపురం డిఎస్పి వీకే మహేష్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ల వారీగా రాజీ కాదగిన క్రిమినల్ కేసులను సాధ్యమైనంత అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని న్యాయశాఖ పరంగా తమ అందిస్తామని తెలిపారు. అలాగే న్యాయవాదులు చెక్ బౌన్స్, భరణం, వివాహ సంబంధ కేసులతో పాటు సివిల్ కేసులు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల రాజీ విషయంలో కక్షదారులను ఒప్పించేందుకు న్యాయవాదులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఇందుకోసం ముందుగానే ప్రీ లోక్ అదాలత్ కూడా నిర్వహిస్తామని ఏడిజె తెలిపారు. కేసుల పరిష్కారం పోలీసులకు తమ పరిధిలో కాకపోతే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. లో కదా పూర్తిస్థాయిలో విజయవంతం పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీపీలు ఇందాద్, నగేష్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, ఎస్ఐలతో న్యాయవాదులు నాగప్ప, రామిరెడ్డి, మురళి, అభిలాష్ లతోపాటు ఆయా న్యాయస్థానాల సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్పిడి పద్ధతులపై పాటించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రైతులు నిరంతరం ఒకే రకమైన పంటను సాగు చేసి నష్టాలకు గురి కాకుండా పంట మార్పిడి పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చలివెందల, బాలంపల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వేసవి దుక్కుల వల్ల ఉపయోగాలు, మొక్కజొన్న లో విత్తనశుద్ధి, కలుపు యాజమాన్య, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం , కత్తెరపురుగు నివారణ గురించి వివరించారు. రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలను సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని అధికం చేయాలన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం, యాంత్రీకరణం , ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు తెలియచేయడం జరిగింది. అలాగే భూసార పరీక్షల ఫలితాలను రైతులకు పంపిణీ చేశారు. అలాగే పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాధిక మాట్లాడుతూ, ఈ సీజన్ లో పశువులలో వచ్చే రోగాలు, వాటి నివారణ గురించి పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పుష్పలత, స్వప్న, రమ్యకృష్ణ, రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేయడం బాధ్యతగా అనుకోవాలి

### విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేయడం బాధ్యతగా వ్యవహరించాలని విశ్వదేపా సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమోరం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం ను పురస్కరించుకొని కార్యాలయంలో అత్యధిక రక్తదానం చేసిన వారందరికీ సేవా సంఘం ఆధ్వర్యంలో చిరు సన్మానమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రక్తదానం అన్ని దానములకన్నా మిన్న అని తెలిపారు. రక్తదానం మరో ఇరువురికి ప్రాణదానం అవుతుందని తెలిపారు.కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా రక్తదానం ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకొని వారికి పునర్జన్మ కల్పించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల సురేష్ తో పాటు చంద్ర,కేశవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాధవ,జుజర్ రఘు, నారాయణస్వామి, మధుసూదన్ నాయుడు, భార్గవ ,ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, నాగార్జున, కిరణ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు అండగా ఉంటా-జన్మదిన వేడుకల్లో పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలో వివిధ పత్రికలు, చానల్స్ లో పనిచేస్తున్న పాత్రికేయులకు అన్ని విధాలా అండగా ఉంటానని పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. పాంచజన్య శ్రీనివాసులు 70వ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రియులు శ్రీనివాసులును ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. అనంతరం పాత్రికేయులు శ్రీనివాసులు చేస్తున్న సేవా కార్యక్రమాలు, జర్నలిస్టుల పిల్లలకు అందిస్తున్న ఉచిత విద్య తదితర కార్యక్రమాల గురించి వివరించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ, తనకు ఉన్న దాంట్లో పరులకు ఉపయోగ పడాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. గతంలో దివంగత జర్నలిస్టు కుటుంబాలను సైతం ఆదుకోవడం జరిగిందన్నారు. అనారోగ్యంగా ఉన్న జర్నలిస్టులకు తన వంతు సహాయం అందిచామన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు వేణుగోపాల్, రియాజ్, నందకుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజినేయుల , ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ షబ్బీర్, సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రకాష్, అల్లీపీరా, రమేష్, రాజేష్, ప్ర కాష్, ప్రదీప్, సాయి చరణ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గం లో భారీ చేరికలతో బీజేపీ దూసుకుపోతుంది

**వైసీపీ అవినీతి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత - హరీష్ బాబు**

**నామీ భూములు, రేషన్ దోపిడీ - వైసీపీ నేతల అసలైన స్వరూపం -హరీష్ బాబు ఫైర్!**

**సత్యకుమార్ బడుగు వర్గాల ఆశాజ్యోతి - హరీష్ బాబు గర్వోత్తర ప్రసంగం!**


ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గంలోని రూరల్ మండలం చింతలపల్లి గ్రామంలో జరిగిన భారతీయ జనతా పార్టీ చేరికల కార్యక్రమం జనసంద్రమ్ మధ్య ఉత్సాహభరితంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో నారా కొండయ్య చౌదరి,ఎజ్జే రమేష్, వసంతపురం రమేష్ తమ అనుచరులతో సహా బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కడువా కప్పి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,ఇది కేవలం పార్టీలో చేరిక కాదని, ఇది నిజమైన అభివృద్ధి, పాలనా పారదర్శకత పట్ల ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని చెప్పారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే, వైసీపీ నాయకులు మాత్రం అవినీతి కూపంలో మునిగిపోయారు అని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చిగిచెర్ల సొసైటీ భూములలో 100 ఎకరాలకు పైగా బినామీ పేర్లతో కుంభకోణానికి పాల్పడ్డారన్న ఆరోపణలు,అలాగే ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించిన ఘటనలు ప్రజలకు తెలుసునని తెలిపారు. నాడు%-%నేడు పథకంలో స్కూళ్ల అభివృద్ధి పేరిట జరిగిన వేల కోట్ల అవినీతిపై విచారణలు చేపట్టాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు డిమాండ్ చేశారు. స్కూళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు కేతిరెడ్డి కి లేదని, తన హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన అవినీతిపై ఆయన చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు.కేతిరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ మద్దతుతోనే దోపిడీ రాజకీయాలు నడిపారని,రేషన్ బియ్యం తరలింపు, భూ కుంభకోణాలు, స్కూల్ పనుల్లో అవినీతి %-% ఇవన్నీ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనను బట్టబయలు చేసే నిదర్శనాలని పేర్కొన్నారు. ఇటీవల కేతిరెడ్డి ఎన్డీఏ కూటమి మంత్రి సత్యకుమార్ యాదవ్ పై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను హరీష్ బాబు తీవ్రంగా ఖండించారు.ఒక సామాన్య కుటుంబం నుంచి లారీ డ్రైవర్ కుమారుడిగా ఎదిగిన సత్యకుమార్ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి. ఆయన పేరును తలచే అర్హత నీకుందా కేతిరెడ్డి? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,ప్రజలు విశ్వాసంతో బీజేపీలో చేరుతున్నారని హరీష్ బాబు తెలిపారు.కేతిరెడ్డి ట్యాంపరింగ్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం, 2019లో జగన్ గెలిచిన తీరు గుర్తుకు తెచ్చుకుంటే అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. గంజాయి తాగి పోలీసులపై దాడి చేసిన వారిని పరామర్శకు వెళ్లే నేతలతో ప్రజల భవిష్యత్తు నాశనం చేస్తే నిష్క్రమణ తప్పదు అని హెచ్చరించారు. చివరగా,ధర్మవరం నియోజకవర్గ ప్రజలు బీజేపీని విశ్వసిస్తూ మద్దతు పెంచుతున్నారని, వచ్చే రోజుల్లో మరింతమంది నాయకులు బీజేపీలో చేరబోతున్నారనే సంకేతాలను ఈ కార్యక్రమం ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య, ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున,మైనార్టీ మోర్చా నబి రసూల్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి చంద్ర మహేష్, బిజెపి నాయకులు వీర నారప్ప, వసంతపురం రమేష్, ఆర్వీటి ఆనంద్, పోతుకుంట రాజు, నారప్ప, గొట్లూరు అనిల్, లక్ష్మీనారాయణ, వడ్డే శీన, బోయ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి టిడిపి నాయకుడి గ్రానేట్ వితరణ


ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని శ్రీకంఠపురం లో కొలువు దిరీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా దేవాలయానికి అవసరమైన గ్రానేట్ ను మంగళవారం టిడిపి నాయకులు మంగేష్ వితరణగా అందజేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ ల సమక్షంలో దేవాలయానికి అవసరమైన 12 చదరాల గ్రానేట్ ను ఆలయ కమిటీ చైర్మన్ ఉదయ్ కుమార్, గ్రామ పెద్దలు ఆదెప్ప, మేకల నరసింహప్ప, గంగప్ప, గంగాధరప్ప, రమేష్ లకు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మయ్య, కౌన్సిలర్ గిరీష్ కుమార్, వెంకటేష్,లింగేష్, మహేష్, అంజి పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న సర్పంచ్ శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని బొడ్డు రాచన్న వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల స్వామి వారి ఆలయం ప్రారంభించి 41 రోజుల సందర్భంగా వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు సీతారాముల స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు రెడ్డయ్య , శ్రీకాంత్, ఆదినారాయణ, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో యోగాదినోత్సవం జరపాలి కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాభూమి, అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 4,500 వేదిక లలో యోగాంధ్ర కార్యక్ర మాలు ఈనెల 18, 19, 20 తేదీలలో యోగాస నాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి జూన్ 21 తేదీన 11వ అంతర్జా తీ%ం%య యోగా దినోత్స వం సంపూర్ణంగా నిర్వ హించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలి పారు. మంగళవారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయరామరాజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కొని యోగాంధ్ర కార్యక్ర మాల నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ దిశ నిర్దేశం చేశారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారు లను ఉద్దేశించి మాట్లా డుతూ పండుగ వాతావ రణం లో యోగా దినోత్స వాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశా లలు కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు ఆట స్థలాలు గ్రామ వార్డు సచివాలయాలు బహి రంగ ప్రదేశాలు కమ్యూ నిటీ హాళ్లు, క్రీడా ప్రాంగ ణాలను ఇప్పటివరకు 4500 వరకు గుర్తించివీటిలో యోగా కార్యక్ర మాలు నిర్వహణకు విద్యార్థిని విద్యార్థులు వివిధ శాఖల సిబ్బంది ప్రజలను నమో దు చేస్తూ ఈనెల 18 19 20 తేదీలలో యోగ అభ్యసన శిక్షణ కార్య క్రమాలను నిర్వహించా లన్నారు. యోగా బ్యాసన కార్యక్రమాలలో నమోదు చేసుకుని పాల్గొన్న వారం దరికీ ప్రశంసా పత్రాలు జారీ అవుతాయన్నారు. ఎన్రోల్మెంట్ ప్రక్రియను పూర్తి చేసి జిల్లావ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది పాల్గొనేలా పక ద్బందీగా చర్యలు తీసుకోవాలని తాసిల్దా రులు ఎంపీడీవోలు మండల విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. విద్యాసంస్థల ఉన్నతా ధికారులు నమోదు ప్రక్రియలో సహకరించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వరరావు డీఈవో షేక్ సలీం భాష సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి మమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం వ్యవసాధికారిగా ప్రవీణ్..

ప్రజాభూమి అమలాపురం




అమలాపురం రూరల్ మండలం వ్యవసాయాధికారిగా కె.ప్రవీణ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన కదలి ధర్మ ప్రసాద్ బదిలీపై అంబాజీపేట వెళ్ళారు.ఆయన స్థానంలో కాట్రేనికోన మండలం నుంచి ప్రవీణ్ బదిలీపై అమలాపురం వచ్చారు. అయనకు వ్యవసాయ శాఖ సిబ్బం స్వాగతంపలికి అభినందనలు తెలిపారు.

# పేదలకు మేలు చేయడమే వికసిత్ భారత్ లక్ష్యం...!

## సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట.

## మహిళలు,రైతులు,యువతకు ప్రాధాన్యత.

## మోదీ11 సంవత్సరాల సుపరిపాలనపై ముళ్లపూడి రేణుక.

ప్రజాభూమి,రామచంద్రపురం.



దేశంలో పేదలకు సుపరిపాలన అందిస్తూ మేలు చేయటమే వికసిత్ భారత్ ప్రధాన లక్ష్యం మని మాజీ మున్సిపల్ చైర్మన్ బిజెపి నాయకురాలు ముళ్ళపూడి రేణుక పేర్కొన్నారు.ఈమేరకు దేశంలో మోదీ11 సంవత్సరాల సుపరిపాలనలో బాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామచంద్రపురం మండలం హసన్ బాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ , బిజెపి నేత నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో బిజెపి రూరల్ అద్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యవక్త మాజీ మున్సిపల్ చైర్మన్ ముళ్లపూడి రేణుక, కోనసీమ జిల్లా అద్యక్షులు అడబాల సత్యనారాయణ, అనకాపల్లి ఇంచార్జ్ కర్రిచిట్టిబాబు,కిసాన్ సెల్ జాతీయ కార్యవర్గ సబ్యులు నల్లా పవన్ లు తదితరులు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా
వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ 11 సంవత్సరాల వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట అని ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం దేశంలో పేదరికం ఐదు శాతం తగ్గిందని ఎన్డీయే కూటమిని ప్రభుత్వాన్ని ప్రజలు ఏవిధంగా ఆశీర్వదిస్తున్నారో దానికి జవాబుదారీతనంగా పరిపాలన ఉందన్నారు.
భారతదేశపు ప్రజలు డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించుకున్న కారణంగా అవినీతి రహిత పాలన అందించేలా దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చేసుకొని , జర్మనీని అధిక మించి ప్రపంచ స్థాయిలో 4వ స్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలో జపాన్‌ను దాటి మూడోవ స్థానంలోకి చేరడానికి ప్రయత్నం చేస్తున్న ప్రధాని మోడీ పాలనపై ప్రతి ఏడాది లాగే ప్రోగ్రెస్ కార్డ్ ఇస్తున్నామని తెలిపారు.దేశంలో పేదలకు మేలు చేయడమే వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి 11 ఏళ్లలో అవినీతి జరిగిందని ప్రధాని మోడీ వేలెత్తి చూపించు కోలేదున్నారు. భారతదేశంలో 80 కోట్ల మందికి రేషన్ అందిస్తున్నామని.హ, ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం దేశంలో పేదరికం ఐదు శాతం తగ్గింది అని 2047 నాటికి మనం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్న ట్లు పేర్కొన్నారు. గతంలో కేవలం 7 కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారని. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి న్నారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. అనంతరం బిజెపి శ్రేణులు ప్రతిజ్ఞ చేసారు ఈసంధర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ లు సలాది వీరబాబు,చుండ్రు సాయిరాం భార్గవ్ డా బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోనసత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, నియోజకవర్గ కోకన్వీనర్ సలాది శేఖర్, బీజేపీ ఓబీసీ అధ్యక్షులు ఇంధన సత్యనారాయణ,హసన్ బాద్ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ,వార్డ్ సభ్యులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .





# కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడులను అన్ని దేశాలు ఖండించాయి: ఎంపి గంటి హరీష్ మాధురి


ప్రజాభూమి అమలాపురం




కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడులను అన్ని దేశాలు ఖండించాయని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధురి బాలయోగి తెలిపారు. అమెరికా,పనామా,గయానా,బ్రెజిల్,కొలంబియా దేశాలకు అఖిల పక్ష ప్రతినిధుల బృందంలో సభ్యునిగా పర్యటన అనంతరం అమలాపురం తిరిగి వచ్చిన హరీష్ మంగళవారం సత్యనారాయణ గార్డెన్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల పక్ష బృందాలు వెళ్లిన దేశాలన్నీ భారతదేశానికే మద్దతు తెలిపాయన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలు ఎండగట్టేందుకు విదేశీ బృందంలోని సభ్యుడైన ఎంపీ గంటి హరీష్ బాలయోగి .డాక్టర్ శశి థరూర్ నేతృత్వంలోని బృందం 11 సెప్టెంబరు 2001లో, అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ అమెరికా సంయుక్త రాష్ట్రాల ముఖ్యమైన ప్రభుత్వ, వాణిజ్య స్థానాలపై చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయిన వారి స్మారక చిహ్నాన్ని మరియు మ్యూజియం ను సందర్శించి స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించారన్నారు. భారత ఎంపీల ప్రతినిధి బృందం గయానా మాజీ అధ్యక్షుడు (2000-2012) మరియు ప్రస్తుత ఉపాధ్యక్షుడు భరత్ జగ్దియోతో అధ్యక్ష భవనంలో అద్భుతమైన సమావేశం జరిగినట్లు తెలిపారు.ఇటీవలి సంఘటనల నేపథ్యంలో భారతదేశం యొక్క ఆందోళనల పట్ల ఆయన బలమైన సానుభూతి వ్యక్తం చేశారన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం తీసుకున్న స్పష్టమైన, నైతికమైన నిర్ణయానికి పనామా దేశ ప్రభుత్వం స్పందన ప్రశంసనీయమైనదని తెలిపారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ దేశ,ప్రపంచ దేశాల భద్రత కోసం భారతదేశం తీసుకుంటున్న చర్యలకు అధ్యక్షుడు ములినో సంపూర్ణ మద్దతు ప్రకటించారని హరీష్ తెలిపారు..అమెరికా దేశం మద్దతు పూర్తిగా భారత దేశానికి ఉంటుందని డేవిడ్ వాన్స్ స్పష్టంగా తెలిపారని హరీష్ తెలిపారు.అలాగే కొలంబియా దేశం వెళ్ళిన పుడు ఆ దేశ ప్రతినిధులకు పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి చేసిన విధానాన్ని వివరించామని పహల్గాంలో 26 మందిని ఏ విధంగా పొట్టనపెట్టు కున్నారో వివరిం చామన్నారు. అనంతరం ఎదురు దాడి చేయాల్సిన పరిస్థితితులను తెలిపామన్నారు. కొలంబియా దేశ ప్రభుత్వం పాకిస్థాన్ లో మరణించిన వారికి సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపిన పోస్ట్ ను ఉపసంహరించుకుందని కొలంబియా దేశం మనకు మద్దతు అని తెలియజేయడానికి ఇది ఒక ఉదాహరణ అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు..

# పశువులను పాడి ఉత్పత్తులను ఘన నీయంగా పెంచేందుకు చర్యలు: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ఇటీవల నిర్వహించిన పశుగణన సర్వే ప్రకారం డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పశు వుల సంఖ్య బాగా తగ్గిందని పశువుల సంఖ్యను పాడి ఉత్ప త్తులను గణనీయంగా పెంచేందుకు పశుసం వర్ధక శాఖ అధికారులు వివిధ పథకాలు ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా స్థాయి లో పశుసంవర్ధక శాఖ పశువైద్యుల సిబ్బందితో సమావేశం నిర్వహించి 22 మండలాలలో కొబ్బరిలో అంతర పంటగా మైదాన ప్రాంతాలలో రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందించి పశుగ్రాస అభివృద్ధికి ఉపాధి అను సంధానంతో చేపట్టాల్సిన చర్యలు, పాల ఉత్పత్తులపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 640 ఎక రాలలో పశుగ్రాస అభివృద్ధికై శాఖా పరంగా గుర్తించడం జరిగింద న్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పావలా వడ్డీ పై రెండు లక్షల వరకు రుణాన్ని పాడిపశువుల కొనుగోలుకు లేదా పశు పరిశ్రమ ఏర్పాటుకు ఎక్కువగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా ఎస్ ఎస్ జి , స్త్రీనిధి, ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకం బీసీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాయితీతో కూడిన రుణాలు బ్యాంకుల ద్వారా అందిం చేందుకు పాటుపడాలన్నారు. నరేగా అనుసంధానంతో మినీ గో కులాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు పశువుల పాల దిగుబడిని అంచనాలు వేస్తూ పాడి రైతులను అన్ని విధాల ప్రోత్సహిం చాలన్నారు. 75% రాయతీపై పశుగ్రాస విత్తనాలను అందిస్తూ నరేగా అనుసంధానంతో ఏటుగట్లు, కాలువ డ్రైనేజీగట్లు పశు గ్రాస సాగును చేపడుతూ ప్రయోగాత్మకంగా పాడి రైతులకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు కూడా పాడి రైతులను ఆదుకునే దిశగా పాడి యూనిట్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎస్ మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు పశువైద్యులు పాల్గొ న్నారు.

# అమ్మకి వందనం- నిబంధనలు న్యాయమేనా....గతంలోని నిబంధనల మీద సన్నాయి నొక్కులు

## ఇప్పుడు అవే నిబంధన ల మీద స్వారీలు ఎంపీటీసీ సభ్యులు వివి రాజు

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వానికి కొన్నిసొంత ఏజెన్సీ సంస్థల తాజా సర్వేలతో షాక్ తగిలింది. ఏడాది కాలంలోనే ప్రభుత్వ ప్రతిష్ట దారుణం గా దెబ్బతిన్న వాస్తవాన్ని కూటమి అనుకూల సంస్థలే కళ్ళకు కట్టినట్టు వివరించాయి. కూటమి ప్రతిష్ట ను దెబ్బ తీసిన అనేక అంశాలలో మొదటిది ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం. 12 లక్షల కోట్ల బడ్జెట్ అవసరం అయ్యే ప్రధాన 6 హామీలతో పాటు 143 హామీలను కూటమి నాయకత్వం ఎన్నికల సమయం లో హామీ ఇచ్చింది .పేరుకు ఒకట్రెండు హామీలను అమలు చేసినా ఇందులో ఏ ఒక్క హామీ ని పూర్తి స్థాయిలో అమలు పరిచింది లేదు.హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు ఒక నిర్ధారణ కు వచ్చిన సమయం లో నష్ట నివారణకు కూటమి ప్రభుత్వం అమ్మకి వందనాన్ని అరకొర నిధులతో,అనేక ఆంక్షలతో ఆదరా బాదరా గా అమలు చేసింది. గతంలో ప్రతి సంవ త్సరం అమ్మ ఒడి కి ముందు విద్యాలయాల నుండి, విద్యా శాఖాదికారుల నుండి వాలెంటీర్స్ నుండి ప్రతి తల్లి డేటా సేకరించి పక్కాగా అమ్మ ఒడి వేసేవారు. ఇప్పుడు ఏ డేటా ను అనుసరించారో తెలియదు కానీ ఒకే ఆధార్ కార్డు మీద పదులు, వందల్లో కూడా పేర్లు ఉన్నట్టు వెల్లడయింది.అర్హత వున్నవారిని కూడా అనర్హుల జాబితాలో చేర్చడం జరిగింది గతంలో 300 యూనిట్ల కరెంట్ వాడితే అనర్హత, ఇచ్చిన వారికేమో రెండు వేలు కోత లాంటి వాటి మీద ఉపన్యాసాలు దంచిన కూటమి నాయకులు నేడు అవే నిబంధనలు పెట్టి వేలాది మంది పై అనర్హత వేటు వేయడం, పథకం లో కోత పెట్టడం లాంటివి ఏ కోవలోకి వస్తుందో, దీన్ని ఎలా సమర్ధించుకుంటారో చెప్పాలి..అయిదేళ్ల పాటు అమ్మకి వందనాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీ లో మెదటి ఏడాది ఎగ్గొట్టి, నాలుగు సంవత్సరాలకే పరిమితం చేశారు.ఒక ఏడాది అమలుకే ఆపసోపాలు పడుతు న్నారు. మిగిలిన మూడు సంవత్సరాల మాట దేవు డెరుగు ఇది చేతల ప్రభుత్వం కాదు, కోతల ప్రభుత్వం.

# మాతృ శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





స్కానింగ్ సెంటర్స్ లలో డేకాయట్ ఆపరేషన్ కోసం ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఉందని , వాటి ద్వారా సూచించిన అంశాల పై సమావేశాలు నిర్వహించాలని, పరిష్కారమయ్యే విధంగా చర్చించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బహుళ సభ్యుల సాధికార కమిటీ మరియు జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గర్భస్థ శిశువు నిర్ధారణ చేయడం లింగ ఎంపిక నిషేధం అని అటువంటి ఘటనలు విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గర్భస్త శిశువు నిర్ధారణ పరీక్షలు చేయడం, అబార్షన్, పోస్ట్ అబార్షన్ కోసం వాడే మందులు వినియోగం పై ప్రతి నెలా డ్రగ్స్ కంట్రోలర్ ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో ఒక ఆడపిల్ల, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారిలో ఎంతమంది కి అబార్షన్ చేయడం జరిగింది అనే వివరాలు తెలుసుకోవాలన్నారు. డికాయట్ ఆపరేషన్ కోసం ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్కానింగ్ సెంటర్స్ విషయంలో కొత్తగా అనుమతులు, ప్రస్తుతం కొనసాగుతున్న వాటికి రెన్యువల్, సవరణలు విషయంలో నియమ నిబంధనలు అర్హతలు పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ కి అనుమతులు ఇచ్చే క్రమంలో నిర్దుష్టమైన కార్యకలాపాలు నిర్వహించేందుకు లోబడే ఉత్తర్వులు జారీ చేయడం, వాటిని సుస్పష్టం చేయాలని కలెక్టర్ తెలియజేశారు. డెకాయట్ ఆపరేషన్ సమయంలో ఎటువంటి లోపాలు లేవని నివేదిక ఇవ్వడం సంతృప్తి చెందేలా లేదని పేర్కొన్నారు. ఆయా స్కానింగ్ సెంటర్స్ లలో పని చేసే రేడియోలజిస్ట్ వివరాలు, ఎక్కడ పనిచేస్తున్నారు, ఇంకో స్కానింగ్ సెంటర్ లో కూడా పని చేస్తున్నది వంటి విషయాలు కూడా పేర్కొనాలనీ కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. పి సి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ 1994 మరియు 1996 లో నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా స్కానింగ్ కేంద్రాలు, ఆసుపత్రుల సేవలు పై డెకాయిట్ ఆపరేషన్ ఉండాలని, తనిఖీలు నిర్వహించి అందచేసిన నివేదికల విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా సిఫార్సు చేయడం పై కలెక్టరు స్కానింగ్ సెంటర్ వారీగా అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో సమీక్షా నిర్వహిస్తూ, కొత్తగా అనుమతులు కోసం సిఫార్సు చేసిన స్కానింగ్ సెంటర్ వివరాలు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, నివేదిక అందచేయాలని అధికారులను ఆదేశించారు. నేటి కాలంలో స్కానింగ్ సెంటర్ యొక్క ఆవశ్యకత పెరిగిన దృష్ట్యా వైద్యులు చేసిన సూచనలు పరిగణలోనికి తీసుకుంటూ, వాటికి సంబంధించి ఇచ్చిన అనుమతులకు లోబడే కార్యకలాపాలు నిర్వహించా లన్నారు. అబార్షన్, ప్రీ అబార్షన్ కోసం వినియోగం అవుతున్న మందుల లావాదేవీలు పై డ్రగ్ కంట్రోలర్ ప్రతి నెలా నివేదిక అందచేయాలని ఆదేశించారు . అదే సమయంలో ఒక ఆడపిల్ల, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారిలో ఎంతమంది కి అబార్షన్ చేయడం జరిగింది అనే వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పిసి అండ్ పిఎన్డిటి యాక్ట్ పై “ఆడపిల్ల అయితేనేమి” అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. చట్ట ఆవశ్యకత , ముఖ్య ఉద్దేశ్యం , జన్యు పరీక్షల నిర్వహించే క్రమంలో ముఖ్య అంశాలు, పరీక్షల ఉద్దేశ్యం , నిర్వహించ తగిన పరీక్షల పై అవగాహన కల్పించడం జరిగింది. చట్ట ఉల్లంఘన చేస్తే విధించే శిక్షల వివరాలు తెలియ చేశారు. సమాజంలో పౌరులు కూడా తమ వంతుగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఎంహెచ్ఓ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, డి ఐ వో డా పి. కోమల, గైనకాలజిస్ట్ హెడ్ డా. అక్కా మాంబ , శిశువైద్యుడు డాక్టర్ మోహన్ చంద్ర , పాథాలజీ డాక్టర్ వెంకట్ లక్ష్మి, పిసి అండ్ పిఎన్డిటి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పిఎస్ఎల్ ప్రసన్న, డిప్యూటీ డీఎమ్ హెచ్ వో డా. పి. సుధాకర్ బాబు, డాక్టర్ జె. సంధ్య, డివిజనల్ పిఆర్వో ఏం. లక్ష్మణా చార్యులు, ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తక ఆవిష్కరణ...!

**బాబు మోసాలును ప్రజలులోకి తీసుకెళ్లే ప్రయత్నం.**


**భారత దేశ చరిత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్.**

**రామచంద్రపురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం.**

**రాబోయే ఎన్నికలులో మళ్ళీ వైసీపీదే అధికారం.**

ప్రజాభూమి,రామచంద్రపురం.

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ,ఆయన తనయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు పోలినాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈమేరకు మంగళవారం రామచంద్రపురం మండలం హాసన్ బాధ శెట్టిబలిజి కల్యాణమండపం నందు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మండల అధ్యక్షులు పోలీనాటి వరప్రసాద్ మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన నాయకుడని, భారత దేశ చరిత్రలో ఎన్నకలులో ఇచ్చిన హామీలులో నవరత్నాలు అనే పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిన ఒకే ఒక ముఖ్య మంత్రిగా జగన్ నిలిచారని పేర్కొన్నారు. అందకే జగన్ అంటే నమ్మకం,బాబు అంటే మోసం అనే పుస్తకం ఆవిష్కరణ ద్వారా ప్రజలులోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజలను తనకున్న ఎల్లో మీడియా ద్వారా ప్రజలును ప్రక్కదోవ పట్టిస్తున్నారే తప్ప అమలు చేసే విధానం లేదని అందుకే చంద్రబాబు అంటే మోసం అని అన్నారు.అలాగే మండల ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలలో మహిళలుకు ఉచిత బస్ అని చెప్పి నేటికీ అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు, నాడు మాజి ముఖ్య మంత్రి జగన్ ప్రవేశపెట్టిన అమ్మవడి అనే పథకానికి పేరు మార్చి తల్లికి వందనం అని పెట్టి 15 వేలరూపాయలు కాకుండా 13 వేలు వేసి మహిళలును మోసం చేసిన గనుడు చంద్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పేమ్మిరెడ్డి మురళి చంద్రబాబుపై సెటర్లు వేశారు.అందులో ముఖ్య మైన అంశం రైతులకు రైతు భరోసా అమలు చేయకుండా




జాప్యం చేస్తూ,నిరుద్యోగ భృతి మరియు అలానే ఉద్యోగాలు కల్పించడంలో చంద్రబాబు ఎన్నికలులో చెప్పిన మాటలు అన్ని కూడా అబద్ధం అని ప్రజలు తెలుసుకున్నారని రాబోయే ఎన్నికలులో కూటమి ప్రభుత్వంకి కచ్చితంగా బుద్ధి చెపుతారన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలంలో గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలుకు వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .

## పశు వైద్యశాల డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సన్మాన సభ

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్యశాల బి.మఠం ప్రాంతీయ పశు వైద్యశాల బి.మఠం నందు సమీక్ష సమావేశం జరిగినది. ఇందులో భాగంగా సాధారణ బదిలీలు జరిగినటువంటి స్థానాల్లో కొత్త పశు వైద్యాధికారులు నియమించబడ్డారు. పెద్దిరాజు పల్లి పశువైద్యశాలకు మహేశ్వర్ రెడ్డి,ప్రభలవీడు పశువైద్యశాలకు డాక్టర్ హేమలత, బి.కోడూరు పశు వైద్యశాలకు డాక్టర్ స్నిగ్ధ ప్రణీత నియమించబడ్డారు. ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించి ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన డాక్టర్ లక్ష్మీ నరసయ్య,డాక్టర్ భరద్వాజ్ కృష్ణ, డాక్టర్ నిత్యానంద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి కడప జిల్లా పశుసంవర్ధక అధికారి(జేడీ) డాక్టర్ శారదమ్మ గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి బదిలీలు సర్వసాధారణమని బదిలీ అయిన డాక్టర్లు వారి స్థానంలో కొత్తగా వచ్చిన డాక్టర్లు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి రైతుల అభ్యున్నతికి పాటుపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పశు వైద్యాధికారులు, అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు(ఏ హెచ్ ఏ లు) గోపాలమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పోరుమామిళ్ల సిపిఐ 10 వ మండల మహాసభలు జయప్రదం చేయండి

### సిపిఐ మండల మహాసభల విజయవంతం కోసం ప్రతి సభ్యుడు సైనికుల పని చేయాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఈనెల 23వ తేదీన సిపిఐ 10వ మండల మహాసభ విజయవంతనికి మండల ప్రజలు సహకరించాలని పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య లు పార్టీ సభ్యులకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులు అందరూ కూడా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండల మహాసభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య , సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ నియోజకవర్గంలోని కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై, సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల కోసం కష్టజీవుల కోసం చమట చుక్కలు రైతు నీరుగా మారితే, రక్తాన్నిగా ప్రజల కడుపు ఆకలి తీర్చడానికి రైతన్న కోసం ప్రాజెక్టులో పంట కాలవలు పూర్తి చేయాలని, మండల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తూనే ఉంటామని పదవ మండల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది అలాగే భవిష్యత్తు పోరాటాలకు నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విష్ణు, రామసుబ్బయ్య, చాంద్ భాషా, సుధాకర్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ విభాగం కమిటీ కార్యదర్శి గా పెద్దింటి వెంకటయ్య నియామకం



ప్రజాభూమి, వేంపల్లె

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయా విభాగాలకు వేసిన కమిటీ లలో ఇడుపులపాయ పంచాయతీ వాసికి చోటు దక్కింది. కడప జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగం కమిటీ కార్యదర్శి గా ఇడుపులపాయ పంచాయతీ లోని మారుతి నగర్ కు చెందిన పెద్దింటి వెంకటయ్య ఎన్నికయ్యారు. ఆయనకు ఇడుపులపాయ, మారుతి నగర్, వేంపల్లి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామకం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డికి, జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి కి, మరియు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వైకాపా చేనేత విభాగ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి ఈశ్వరయ్య

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింహాద్రిపురం మండలం చవ్వారు పల్లె గ్రామానికి చెందిన దాసరి ఈశ్వరయ్య వైకాపా చేనేత విభాగ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. వైకాపా ప్రధాన కార్యాలయం నుంచి నియామక పత్రాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన ఎంపికకు కృషిచేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి,సింహాద్రిపురం మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యలపై స్పందించిన జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రజలు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆయన వెంటనే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట గండి దేవస్థానం ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ, వైసీపీ నాయకులు మణి గోపాల్ రెడ్డి, మోహన్ పవార్ తదితరులు ఉన్నారు.

## పారిశుధ్యం పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని టిడిపి నాయకులు అహమ్మద్ అలీ, తక్కెల షరీఫ్ లు కోరారు. వేంపల్లె గ్రామ పంచాయతీకి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డిని టిడిపి యువ నాయకులు అహమ్మద్ అలీ, తక్కెల షరీఫ్, గంగాధర్ రెడ్డి, శేఖర్, యాసిన్ లు కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. గత కొన్ని నెలలుగా పంచాయతీకి ఇఓ లేక పోవడంతో పారిశుధ్యం పనులు సరిగా జరగలేదని ఇఓ దృష్టికి తెచ్చారు. కార్మికులకు జీతాలు చెల్లించి పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. కార్మికులకు జీతాలు ఇవ్వక పోవడంతో వారి కుటుంబాలు కూడ చాలా హీన స్థితిలో ఉన్నాయాని వారి పరిస్థితులపై కూడ దృష్టి పెట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో పేద విద్యార్థులకు సిద్ధంగా బ్రహ్మంగారిమఠం మహా గురుకులం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లె ఆచాలా నంద ఆశ్రమం నందు గల గురుకుల పాఠశాల జిల్లాలోని పేద విద్యార్థులకు అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో.. డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులం విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారంకలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు, విద్యార్థుల అడ్మిషన్ సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 460 మంది విద్యార్థులతో అడ్మిషన్లను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అడ్మిషన్లు పూర్తయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా.. రోడ్లు, విద్యుత్, నీటి పైప్ లైన్, గ్రీనరీ, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాలన్నారు. ఆధునాతనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థలను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ఇతర పాఠశాలల్లో చదువుతూ.. నాణ్యమైన విద్యతో పాటు వసతి సదుపాయాలు కూడా కావాలని కోరుకునే అన్ని కేటగిరీలకు చెందిన పేద విద్యార్థులకు అడ్మిషన్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల అవసరాలను గుర్తించి అవకాశం కల్పించాల న్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో సీటు అందని.. అర్హులైన పేద విద్యార్థులకు మహా గురుకులంలో అడ్మిషన్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. 2016 లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని.. మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకనూ పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను అడ్మిషన్లు పూర్తయ్యేలోపు సిద్ధం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కో. ఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. రామలింగరాజు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, జోయల్ విజయ్ కుమార్, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి

ప్రజాభూమిపులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామ రైతుసేవా కేంద్రం లో మండల వ్యవసాధికారి చెన్నారెడ్డి అధ్యాక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా పొలంపిలుస్తోంది కార్యక్రమం లొ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలి అని తెలిపారు. ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన అరటి పంట లో సిగటోక, ఆకు మచ్చ తెగులు, ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన గెల వేయని చెట్లకు ప్రొపెకోనాజోలు 2 ఎంఎల్/ఎల్ ఐ టి ం హార్టికల్చర్ మినరల్ ఆయిల్ ఆయిల్10 ఎంఎల్/ఎల్ ఐ టి కలిపి పిచికారీ చేసుకోవాలని, గెల వేసిన చెట్లకు ప్రొపెకోనాజోలు ం డిఫెనాకానాజోలు మందు మిశ్రమాన్ని పిచికారీ చేసుకోవాలని, మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా , పోటాష్ లను డ్రిప్ లో పంపించాలని తెలియజేసారు. వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖిబవ, పి ఎం కిసాన్, గురించి వివరిస్తూ సబ్సిడీ కి జిప్సం కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఏపీ సీఎం ఎఫ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఘన జీవామృతం తయారీ విధానాన్ని రైతు లకు వివరించారు. ఈ కార్యక్రమములో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు రాఘవ, కీర్తన, మల్లికార్జున, ఎలీషా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం: ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని, నాయకులకు, కార్యకర్తలకు అండగాఉంటామని, ఇచ్చిన హామీలు నెరవేర్చ డంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు వేచి చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థుల ను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. 12 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు .అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవా ణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ11 సంవత్సరాల పరిపాలన పై గ్రామ సభ

### హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

ప్రజాభూమి ఒంటిమిట్ట:







భారతీయ జనతా పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు అధ్యక్షతన మంగళవారం నాడు ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి గ్రామంలో ప్రధానమంత్రి 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగినది

ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని కేంద్రంలో ఉన్నటువంటి మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు ప్రపంచ దేశాల్లో భారత దేశ గౌరవాన్ని ఆయన ఇనుమడింపజేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం ఢిల్లీ నుంచి గ్రామస్థాయి వరకు అనేక రకాల సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నటువంటి విషయాన్ని తెలియజేశారు ముఖ్యంగా మహిళలకు డ్వాక్రా గ్రూపులు ద్వారా గౌరవ ప్రధానమంత్రి గారు లకపతి అనే ఒక పథకం కింద ప్రతి ఒక్కడ్వాక్రా మహిళ ఈ దేశంలో ఒక లక్షాధికారి కావాలి అనే ఉద్దేశం ప్రధాని దన్నారు మీ వాళ్ళు ఎవరైనా కూడా ఏమైనా ఒక వ్యాపారము ఒక చిన్న కుటీర పరిశ్రమ చేయాలనుకున్న ఒక ఆటో ఏమైనా కొనాలనుకున్నా కూడా మీకు మీ డ్వాక్రా గ్రూపుల ద్వారా మీకు లోన్లు కూడా అందించడం జరుగుతుంది ఇటువంటివి అనేక పథకాలుఅమలు చేస్తున్నారు రైతు భరోసా ఇ స్తున్నాము మీకు రైతు భరోసా రెండు విధాలు వస్తుంది సెంట్రల్ గవర్నమెంట్ కేంద్ర ప్రభుత్వం మీకు 6000 రూపాయలు ఇస్తున్నారు ఈ కార్యక్రమంలో కార్యక్రమాలకు కన్వీనర్ చీర్ల శ్రీనివాస్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ రామ్ జగదీష్ స్వామి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మృగరాజు రమణయ్య రాజంపేట పట్టణ అధ్యక్షులు రమణయ్య సీనియర్ బిజెపి నాయకులు వెంకట రామరాజు గారు ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ వెంకటపతి తదితరులు పాల్గొన్నారు సభలో మహిళలు అత్యధికంగా పాల్గొనడం పట్ల జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ గారు మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ ను అభినందించారు పార్టీ ఇంకా కృషి చేయాలని మండలంలో ఆయన తెలియజేశారు

## జేఎన్టీయూ కళాశాల కాంటాక్ట్ అధ్యాపకుల ఆందోళన

### కొత్త అగ్రిమెంట్ తో తమ ఉద్యోగాలకు భద్రత ప్రశ్నార్థకం

### విధులను బహిష్కరించి నిరసన తెలిపిన కాంట్రాక్టర్ అధ్యాపకులు



ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో కాంటాక్ట్ అధ్యాపకులు మంగళవారం ఆందోళన బాట పట్టారు. కొత్త అగ్రిమెంట్ పేరుతో తమ ఉద్యోగాల భద్రత ప్రశ్నార్థకం అవుతుందని, కొత్త అగ్రిమెంట్లో తమకు వ్యతిరేకంగాకొన్ని అంశాలను చేర్చి తమ జీవితాలతో ఆటలాడుతున్నారని విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము జేఎన్టీ యూ కళాశాలలో దాదాపు 15 సంవత్సరాలుగా కాంటాక్ట్ అధ్యాపకుల గా పనిచేస్తూ ప్రతి సంవత్స రం అగ్రిమెంట్లో సంతకం పెడుతూ విధులు నిర్వహి స్తున్నామన్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషిస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో జేఎన్టీయూలలో లేని కొత్త అగ్రిమెంట్ అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రవేశపెట్టడం చాలా బాధాకరమన్నారు. కొత్త అగ్రిమెంట్ లో ఎటువంటి సమాచారం లేకుండా సర్వీసు నుంచి తొలగించే హక్కు, తమ సమస్యలను కోర్టును ఆశ్రయించకూ డదని,రాజకీయ నాయకుల దగ్గర విన్నవించకూ డదని, అలా చేస్తే తక్షణమే సర్వీసు నుండి తొలగి స్తామని, అలాగే యూనివర్సిటీలు చేసే రిక్రూట్మెంట్లో తమకు ఎలాంటి వెయిటేజీ మార్కులు, తమ సర్వీసును పరిగణలోకి తీసుకోమని తదితర అంశాల ను కొత్త అగ్రిమెంట్లో పొందుపరిచారని దీంతో తమ ఉద్యోగాలకు భద్రత ప్రశ్నార్థకం అవుతుందని వారు వాపోయారు. 15 సంవత్సరాల నుంచి లేని కొత్త అగ్రిమెంటు ఉన్నట్లుండి ఇప్పుడు ఎందుకు తీసుకొ చ్చినట్లు వారు ప్రశ్నించారు. తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తే కుటుంబాలు వీధిన పడతాయని, తమతో పాటు తమ పిల్లల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకం అవుతుందన్నారు. కావున ఉన్నత అధికారులు,రాజకీయ నాయకులు స్పందించి తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని వారు వేడుకున్నారు. ఏది ఏమైనప్పటికీ కొత్త అడ్మిషన్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కళాశాలకు చెడ్డ పేరు వస్తుందని కాంటాక్ట్ అధ్యాపకుల సమస్యను వెంటనే పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. అనంతపురం జేఎన్టీయూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకుఅనంతపురం జేఎన్టీయూ కళాశాల ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కొత్త అగ్రిమెంటుపై కాంటాక్ట్ అధ్యాపకులను సంతకాలు చేయమని కోరామని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపా రు. అగ్రిమెంట్ లో కొత్త అంశాలు ఏవి లేవని పాత అంశాలే ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. తాము ఎవరిని ఉద్యోగాల నుంచి తొలగించడం లేదని వారి అపోహ అని ఆయన అన్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ సమస్యలు సర్దుకుంటాయని ఆయన అన్నారు.

### గూటూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

### 1250 పైగా విద్యార్థులకు లక్ష రూపాయలు విలువ చేసే విద్య సామాగ్రి పంపిణీ





ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని స్థానిక పూల సుబ్బయ్య కాలనీలో గల మున్సిపల్ హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోట లక్ష్మీదేవి సమక్షంలో గూటూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూటూరి ఫౌండేషన్ ప్రతినిధి గూటూరి నాగరాజు, వారి సతీమణి సుజితి నాగరాజు, వారి పిల్లలు గూటూరి సంస్కృతి మరియు ప్రణవి చేతుల మీదగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బాక్స్ వంటి విద్య సామాగ్రితో కూడిన కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లాలో విద్యకు ఎవరిని దూరం చేయకూడదు అనే లక్ష్యంతో గూటూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రిని అందజేయడం జరుగుతుందని ఆ సంస్థ ప్రతినిధి గూటూరి నాగరాజు తెలిపారు. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం పశ్చిమ ప్రకాశం జిల్లాలోని ఎర్రబాలెం, అచ్చంపేట, పాపినేనిపల్లి, నారాయణపల్లి, బొల్లేపల్లి అంకభూపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి కిట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. 1250 మంది విద్యార్థులకు లక్ష రూపాయలకు పైగా వ్యయంతో ఈ కిట్లను అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో గూటూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు వెంటనే పెంచాలి

### 20 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్ళనున్న మున్సిపల్ కార్మికులు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం .ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 20 తర్వాత ఎప్పుడైనా సమ్మె లోకి వెళ్తామని సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్ గారికి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీర్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు వెంటనే పెంచాలని, పెరిగిన ధరలతో కార్మికుల జీవితాల దుబ్బరంగా మారాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జీవో నెంబర్ 36ను అమలు చేయాలని జీవో ప్రకారం 21000/- 24500/-ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అన్ని విభాగాలకు సంబంధించిన కార్మికులకు వేతనాలను వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన తల్లికి వందనం తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ షరతులు లేకుండా మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపచేయాలని అందుకొనుగుణంగా జీవోను సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. గత సమ్మె సందర్భంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆప్కాస్ ను రద్దు చేస్తే కార్మికులందరికీ పర్మిట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించుకుంటే 20 తేదీ తర్వాత రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు,జి హరి, పి సలాం ఖాన్, ఏ రమణ,శేశిరెడ్డి, ఎం సి హెచ్ అల్లూరయ్య, ఎం చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పచ్చి రొట్టె ఎరువులు మరియు భూ సారా పరీక్షలు, కౌలు కి వేసుకునే రైతులు కౌలు రైతు కార్డును మన వి ర్ ఓ ల ద్వారా తీసుకోవలసింది గా, అన్నదాత సుఖీభవ ఈ కే వై సి కూడా పి 4 సర్వే ద్వారా ఆటో మేట్ గా ఈ కే వై సి పూర్తి అవ్వడం జరిగింది.అదే విధంగా ఈ కే వై సి పూర్తి కాని వారికి కూడా మరల అవకాశం ఇవ్వడం జరుగుతుందనీ మార్కాపురం ఏ. ఓ బుజ్జి బాయ్ తెలియ చేశారు.మంగళ వారం మండలంలోని ఇడుపూర్, బోడపాడు గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది.ఆ కార్యక్రమం ఏ .ఓ మాట్లాడుతూ రైతులు అందరూ పచ్చి రొట్టె ఎరువులు, భూ సారా పరీక్షలు, అన్నదాత సుఖీభవ మరియు పి.యం కిసాన్ కొరకు ప్రతి రైతు రైతు సేవా కేంద్రానీ కి వెళ్లి ఈ కే వై సి ని సద్వినియోగించుకోవాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల నాయకులుజవ్వాజి రామాంజుల రెడ్డి గారు ఇడుపూర్ బోడపాడు రైతు సేవా కేంద్రం సిబ్బంది సాయి రామ్, పవనేశ్వరి మరియు ఆయా గ్రామాల్లో రైతులు పాల్గొన్నారు

## శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న సర్పంచ్ శ్రీనివాసులు


ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని బొడ్డు రాచన్న వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల స్వామి వారి ఆలయం ప్రారంభించి 41 రోజుల సందర్భంగా వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు సీతారాముల స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు రెడ్డయ్య , శ్రీకాంత్, ఆదినారాయణ, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన దేవాలయ భూములను రికార్డుల్లో పొందుపరచండి

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల,లింగాల మండలాల పరిధిలో అన్యా క్రాంతమైన భూములను కాపాడాలంటూ, వాటిని రికార్డుల్లో పొందుపరచాలని పులివెందుల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈవో వెంకటరమణ రెవెన్యూ అధి కారులను తహశీల్దార్ కార్యాలయంలో మంగళవా రం కోరారు.ఈ సందర్భంగా పులివెందుల డిప్యూటీ తహశీల్దార్ వెంకటరెడ్డికి ఆయన మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల, లింగాల మండలాల పరిధిలో దాదాపుగా 500 ఎకరాల దేవాదాయ భూములు ఇతర వ్యక్తుల పేరుతో నమోదయి ఉన్నాయని వెల్లడించారు. వీటిని సర్వే చేసి తిరిగి దేవస్థానానికి అప్పగించేలా దేవస్థానం పేరు మీద రిజిస్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ మేరకు వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం త్వరలో గండి క్షేత్రంలో లక్ష లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్

**- రూ.57 లక్షలు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్**

**- గండి ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ**

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం లక్ష లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం అతి త్వరలో చేపట్టనున్నట్లు గండి దేవస్థానం ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండిక్షేత్రం లో అత్యంత వైభవోపేతంగా జరిగే శ్రావణమాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ , కర్ణాటక , చెన్నై రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలి వస్తారని వారి అవసరార్థం నీటి కొరత ఏర్పడకుండా ఉండేందుకు లక్ష లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విషయమై ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి , వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి , చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ల దృష్టికి తీసుకొచ్చానని తెలిపారు. దీంతో వారు మే నెలలో జరిగిన జడ్పీ సమావేశంలో భక్తుల సౌకర్యార్థం గండి క్షేత్రంలో ఒక లక్ష లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం అవసరమని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ తదనంతరం గండిక్షేత్రం ను సందర్శించారు. గండిక్షేత్రం లో శ్రావణమాస ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ట్యాంక్ నిర్మాణం తో పాటు భక్తులకు అవసరమయిన అన్ని సౌకర్యాలు కల్పించాలని గండిక్షేత్రం కు పర్యటనకు వచ్చిన కలెక్టర్ కు వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి విన్నవించారు . స్పందించిన కలెక్టర్ గండిక్షేత్రం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని గండి ఆలయ అధికారులకు సూచించారు. అలాగే గండిక్షేత్రం లో ట్యాంక్ నిర్మాణం కోసం రూ. 57 లక్షల రూపాయల అంచనాతో నిర్మించుటకు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు కోసం కృషి చేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి , జిల్లా పరిషత్ సీఈవో ఓబుళమ్మ , వేంపల్లి జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి , చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి లకు భక్తుల తరపున గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, పాలక మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. హరికిషోర్ బాబు

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. హరికిషోర్ బాబు మంగళవారం దర్శించుకున్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. వీరికి గండి ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి ఆయనకు వివరించారు. గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఫిలిమ్స్ సెన్సార్ బోర్డు మాజీ సభ్యుడు మురళి, మాగిశెట్టి శ్రీనివాసులు, శనగల కిషోర్, నారాయణ, ఇడుపుల పాయ మాజీ సర్పంచ్ పి.వి. చలపతి, పులివెందుల నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు డా. దాసరి రవిశంకర్ ఉన్నారు. అనంతరం హరికిషోర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాపుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

## ఆస్పత్రులలో సేవలు మరింత మెరుగుపరచాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



ఆస్పత్రులలో సేవలు మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రుల డాక్టర్లు, వైద్య మిత్రులు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీరు (రోగులను) ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు వైద్యమిత్ర సహాయ సహకారాలు మీకు సంతృప్తికరంగా ఉన్నాయా, మీరు ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు ఎవరైనా మీ వద్ద నుండి డబ్బులు అడిగారా?, మీకు డా.ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఆస్పత్రి నందు చేరేటప్పుడు అడ్మిషన్ సాఫీగా జరిగిందా, లేదా, ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు ఆసుపత్రి సేవలు మీరు సంతృప్తి చెందారా అనే అంశాల గురించి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఫీడ్బ్యాక్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. ఆయా ఆసుపత్రులలో అందిస్తున్న సేవలలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు వచ్చినా కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఉదయం ఒక ఆసుపత్రిని, మధ్యాహ్నము ఒక ఆసుపత్రిని పని దినాలలో రోజు రెండు ఆసుపత్రులను తనిఖీ చేయాలని డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ ని, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నుంచి పలు రకాల రిపోర్ట్స్ వస్తున్నాయని, వాటిల్లో సేవలందించడంలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి డాక్టర్లకు ఈ విషయం తెలియజేయాలని, దీని ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. మళ్లీ నెల రోజుల తర్వాత రిపోర్ట్ రావడం జరుగుతుందని, ఆ సమయానికి పరిస్థితిలో మార్పు రావాలన్నారు. పరిస్థితిలో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ డా.లక్ష్మణ్ ప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రుల డాక్టర్లు, వైద్య మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాంచజన్య పాఠశాల వార్షికోత్సవం

### -పదేళ్లపాటు విధులు నిర్వహించిన సిబ్బందికి సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలతో పాటు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు 70వ జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యుల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు శ్రీనివాసులు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు వేణుగోపాల్, రియాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో 10 సంవత్సరాలు విధులు నిర్వహించిన సిబ్బందికి సన్మానించి, నగదు బహుమతులు అందించారు. అనంతరం పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, 22 సంవత్సరాల క్రితం ఒక ఆశయంతో పాఠశాలను స్థాపించడం జరిగిందన్నారు. నాటినుంచి నేటి వరకు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు సామాజిక సేవలో సైతం వారిని భాగస్వాములు చేసి సమాజాభివృద్ధికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులు కోసం యోగా, వ్యాయామ, గేమ్స్, స్పోర్ట్స్ లో సైతం తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలకు అనుసందానంగా ట్రస్టును ఏర్పాటు చేసి మంచి మార్కులు సాధించిన విద్యార్థుల ఉన్నత విద్యకు తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. పాఠశాల వార్షికోత్సవం, పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు ఒకే రోజు కావడంతో ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా వేడుకలు జరిగేవి, అయితే పాఠశాల అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో పాఠశాల సిబ్బంది, కుటుంబ సభ్యుల నడుమ కార్యక్రమాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు సందీప్, కార్యదర్శి నందకుమార్, స్కూల్ డైరెక్టర్ లు భారతి శ్రీనివాస్, సత్య, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ స్మిత కృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ నందిత సందీప్, ఎఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, సుపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## చేనేత కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద సిఎన్బి కళ్యాణ మండపం సమీపాన రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని శాంతినగర్ కు చెందిన నిమ్మార్తి ఆంజనేయులు ( 43) మృతి చెందాడు. మృతుడు మగ్గాలకు జా కార్డులు కడుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో జా కార్డులు కట్టడానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. తర్వాత సిఎన్బి కళ్యాణ మండపము వద్దకు రాగానే ఎదురుగా ఉన్న మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కిందకు పడడం జరిగింది. అందులోనే ధర్మవరం వైపు నుంచి ట్రాక్టర్ ఆంజనేయులు పై వెళ్ళింది.దీంతో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. స్థానికులు సమాచారాన్ని టూటౌన్ పోలీసులకు తెలియజేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు మృతి చెందడంతో భార్య పిల్లలు బోరున విలపించడం అందరినీ కలిచి వేసింది. మృతునకు భార్య సరోజమ్మ, కుమారులు ఆకాష్ కలరని,ప్రస్తుతం ఆకాష్ విజయవాడలో బిటెక్ చదువుతుండగా రెండవ కుమారుడు అభిరామ్ ఈ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేశాడని బంధువులు తెలిపారు.టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నేడు నన్నయలో మెగా యోగాంధ్ర ప్రోగ్రాం

### ఏర్పాట్లు పరిశీలించిన వీసీ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నేడు (18వ తేదీ) మెగా యోగాంధ్ర ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను విసి ఆచార్య ప్రసన్న శ్రీ మరియు విశ్వవిద్యాల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నేడు మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామని, విశ్వవిద్యాలయం ప్రాంగణంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు దీనిలో భాగస్వామ్యం అవుతున్నారని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతా ఒకే కుటుంబంగా ఒకచోట యోగాసనాలు చేసే చారిత్రక ఘట్టానికి నన్నయ ప్రాంగణం వేదిక అవుతుందన్నారు. విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులంతా యోగాంధ్ర ప్రోగ్రాం కి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి మరియు విశ్వవిద్యాల అధికారులు హాజరవుతారని తెలిపారు. యోగా డెమో, స్టేజి ఏర్పాట్లు, పార్కింగ్, హాస్పిటాలిటీ వంటి ఏర్పాట్లు పరిశీలించి పలు సూచనలు అందజేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677